# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 26 ❖ Issue - 5 ❖ June 2018



## *"Creating Equity For The Future"*
## *Since 1982*

We invest in Real Estate.
We take pride in multiplying your assets.
We stand strong on our commitment.
Let us work for you!

***My Heartiest Congratulations and Best Wishes to***

# TANA

***in its efforts to serve the social, cultural and educational needs of the Telugu community in North America and across the world!***



*Chowdary 'Charlie' Yalamanchili*
*President*

CNC INVESTMENTS LTD LLP

**4420 FM 1960 West, Suite 224**
**Houston, TX 77068**
**(281) 444-1585 Phone**
**(281) 444-1538 Fax**
**www.cncinvestments.com**
**charliey@cncinvestments.com**

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Volume-26 Issue-5
June-2018

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy (India)**
Email: kathanaveen@gmail.com

*President*
**Satish Vemana**
(703) 731-8367; president@tana.org

*Executive Vice President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; evp@tana.org

*Secretary*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; secretary@tana.org

*Treasurer*
**Ravi Potluri**
(267) 252-2496; treasurer@tana.org

*Joint Secretary*
**Sreekanth Doddapaneni**
(510) 593-1054

*Joint Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Coordinator, Community Services*
**Sateesh Vemuri**
(925) 989-4536

*Coordinator, Women Services*
**Laxmi Devineni**
(732)822-2493

*Councilor-at-large*
**Vinoz Chanamolu**
(630) 608-0003

*Coordinator, Cultural Services*
**Dr. Rajesh Adusumilli**
(732) 406-6980

*Chairperson, Board of Directors*
**Chalapathi Kondrakunta**
(469) 323-8789

*Chairperson, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Immediate Past President*
**Dr. V. Chowdary Jampala**
(937) 475-7809

*Regional Coordinators*
**Lakshminarayana Surapaneni**
Canada - (519) 496-6500
**Mallikarjuna Vemana**
Appalachian - (646) 824-3349
**Raghudeep Meka**
Capital - (804) 490-3171
**Nagaraju Nalajula**
Mid-Atlantic - (973) 610-4385
**Harish Kolasani**
Midwest - (847)-890-3828
**Viswanath Nayunipati**
New England - (518) 951-9989
**Vidya Garapati**
New York - (732) 997-9193
**Sunil Pantra**
North - (248) 469-2349
**Rajendra Lodhisetty**
North Central - (612) 325-8488
**Chandrika Nimmagadda**
Northwest - (503) 810-2510
**Srinivas Sanga**
Ohio Valley - (614) 893-3810
**Vijay Kommineni**
Rocky Mountains - (480) 747-0348
**Seshu Babu Enturu**
South Central - (314) 583-5380
**Bharath Maddineni**
Southeast - (678) 772-1681
**Sugan Chagarlamudi**
Southwest - (972) 393-3680
**Madhu Ravela**
West - (832) 771-6464

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.









**PREARNA Ladies Fun Night** 12



**TANA Mother's Day Celebrations** 10



**TANA Michigan Chapter Volleyball Competitions** 14



**TANA Volleyball & Throwball Tournament** 18




**స్పెల్లింగ్ బీ విజేత** 16

**నివాళి** 32 & 34





# ఇంకా...


Editorial ... 05

President Message ... 07

TANA Foundation Chairman Letter ... 09

Outstanding Community Service Award ... 17

*Book Review:* Men We Reaped - *Padma Wundavalli* ... 20

*కవిత:* దిగులు మేఘం - *డా॥ భీంపల్లి శ్రీకాంత్* ... 23

*కథ:* కాదేదీ బిజినెస్ కనర్హం - *తాడికొండ శివకుమార శర్మ* ... 24

*పుస్తక సమీక్ష:* ఒంటకి - *డా॥ భార్గవి* ... 36

మోటార్ బైక్ పై యూరోలాగ్ - *శ్రీ బసాబత్తిన* ... 38

Poem: Fairy Tales - *Bhavana Bhattiprolu* ... 43

కొసరి పాటల కొసరాజు - చంద్రహాస్ ... 44



# సంపాదకీయం

ఉత్పాదకత (productivity) అన్నది ఆకాశం నుండి ఊడిపడదు. దానికి నిబద్ధత, నిరంతర శ్రమ, మెరుగైన ప్రణాళిక అవసరం. నెల నెలా పత్రిక తేవడంలో నిబద్ధతా, శ్రమా ఉన్నా ఒక్కోసారి ప్రణాళిక గాడి తప్పుతోంది. ఇది నిరాశ కలిగిస్తున్న అంశం. కాకపోతే నెలనెలా క్రమం తప్పకుండా వస్తోందన్నదే పెద్ద ఉపశమనం. పదో తారీఖులోగా తీసుకురావడానికి ప్రయత్నిస్తాను.

అమెరికాలో ప్రతీ ఏటా స్పెల్లింగ్ బీ పోటీలు జరుగుతాయి. ఇందులో గత పదేళ్లుగా భారతీయులదే పై చేయి. ఈసారి పోటీలో విజేత కార్తీక్ నెమ్మాని మన తెలుగువాడు కావడం సంతోషకరమైన విషయం. కార్తీక్‌కి తానాపత్రిక తరపున అభినందనలు.

క్రితం నెల తెలుగు సాహిత్యంలో మేరు శిఖరాలైన ఇద్దరు రచయితలు కీర్తిశేషులయ్యారు. కథా సాహిత్యంలో తనదంటూ ఒక ముద్ర వేసిన పెద్దిభొట్ల సుబ్బరామయ్య ఒకరైతే, తెలుగునాట నవలా విప్లవానికి నాంది పలికిన యద్దనపూడి సులోచనారాణి మరొకరు. వీరి గురించి వ్యాసాలు ఈ సంచికలో ఉన్నాయి. వీరిద్దరికీ తానాపత్రిక తరపున శ్రద్ధాంజలి.

అమెరికాలో వేసవికాలం ఎంతో హుషారు మోసుకొస్తుంది. మూడొంతులు జనాభా రోడ్డుమీదే ఉంటారన్న ఛలోక్తి కూడా ఉంది. విహారయాత్రలూ, హైక్లింగ్‌లూ, ట్రెక్కింగ్‌లూ, సర్ఫింగ్- ఇవన్నీ అందర్నీ ఆకర్షించే క్రీడలు. అందరూ ఇటువంటి క్రీడల్లో పాల్గొనవచ్చు. కానీ ఆయా క్రీడలకి సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యం. అవసరమైన పరికరాలు కొనుక్కొని వీటికి సంసిద్ధులు కండి. ఇక్కడ ఎటువంటి అలసత్వమూ పనికిరాదు. ఈమధ్య ఇలాంటి సందర్భాల్లో ఒకటి రెండు ప్రమాదాలూ, మరణాలూ వింటూనే ఉన్నాం. ఇటువంటివి జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే అందరికీ మంచిది.

ఎవరు ఏ ప్రమాదంలో చిక్కుకున్నా, అసహజ మరణాలు సంభవించినా తానా నిర్వాహకవర్గం ముందుకొచ్చి సహాయపడుతున్నారు. ఇది బహుధా ప్రశంసనీయం.

అమ్మ అద్దమైతే, నాన్న దాని వెనుక కళాయిపూత. ఆ రెండే మన జీవితాలని ప్రతిబింబిస్తాయి. అమ్మ ప్రేమ బాహ్య సౌందర్యమైతే, నాన్న శ్రమ అంతర్వాహిని. ఈ నెల **17**న ఫాదర్స్ డే సందర్భంగా అందరికీ శుభాభినందనలు. అలాగే జూలై **4**, ఇండిపెండెన్స్ డే సందర్భంగా అమెరికావాసులందరికీ శుభాకాంక్షలు.

ఈ సంచికలో తెలుగులో పలు రచనలు ఉన్నాయి. చదివి మీ అభిప్రాయాలనూ, సలహాలనూ మాకు పంపిస్తారని ఆశిస్తూ...

సాయి బ్రహ్మానందం

# acer data labs inc.

*Bright Minds ...... Ace Performances!!!*

## Why Acer Data Labs Inc

- Extensive industry expertise
- Innovation in Operations Synergistic work culture
- Committed to employee development
- Effective and timely communications
- Client Focused – we listen and respond to their needs
- Ethics – a basic tenet – as we say, we do!
- Collaboration with Vendors & Partners - strength of alliances
- 24 Hr Issue Resolution – to Employees,to Clients
- Mutual Success - when our clients/employees grow, we grow, helping us all to reach new heights
- Business controls is everyone's responsibility
- Proven Track record of 100% placements

Knowledge+Competency+Spirit

... Our math for your edge

## About Acer Data Labs Inc

Headquartered in Novi, MI, Acer Data Labs Inc Inc is a certified global IT Services and Solutions Company operating out of 2 locations worldwide in US and Asia. Acer Data Labs Inc has 2 offshore development centers in the India (Bangalore, Hyderabad) an off site Development and Training facility in Detroit, MI.

## Capabilities

A company genuinely on the fast track, Acer Data Labs Inc provides advanced information technology solutions and consulting services to a host of corporate clients in the Banking, Finance, Insurance, Telecom, Health-care, Manufacturing & Utilities, Retail & Distribution and Government sector. Acer Data Labs Inc provides its customers several delivery options such as onsite, offsite, near shore and offshore, to pick and choose from, depending on their internal goals and objectives.

So whether it means configuring or customizing or implementing & supporting applications, Acer Data Labs Inc has just the crucial configuration – the bandwidth, the people, the attitude - to give you that demonstrable edge.

We have many ongoing and new projects across the US and are looking for experienced/ non-experienced (Training is offered) IT professionals for the same.

## We need professionals specializing in:

.Net, SharePoint, Java, AWS, Tibco, Salesforce, Adobe AEM, DevOps, Teradata, DataStage, WebSphere, WebLogic. We are also organizing training for H1B transfers and OPT/CPT candidates at our training locations in US – Detroit, MI. In case you feel the need to undergo training prior to starting work, please go through the information below

We encourage candidates with Masters Degree in any branch of Engineering/ Technology to apply. Registration starts now at our corporate office.

The training duration may vary from 2 weeks– 6 weeks depending on the technology opted for. The training includes paid accommodation and living expenses, and well designed curriculum, certifications, Interaction with certified trainers, Mock interviews, lab support, Real time simulated projects and 24x7 Backend support.

## Training frame work:

- Certified trainers
- Certifications
- 24X7 Backend support
- Real time projects
- Mock interview sessions
- Lab support
- Paid expenses

**To learn more, visit us at www.acerdatalabs.com or contact Ph: 571-606-9919,**
Email:hr@acerdatalabs.com
43155, Main St, Suite 2212C–2, Novi, MI 48375
Copyright © 2010 Acer Data Labs Inc Inc.

Acer Data Labs Inc.



# President's Message

**SATEESH VEMANA**
***President***

తానా కుటుంబసభ్యులకూ, తానాపత్రిక పాఠకులకూ శుభాభినందనలు!

మదర్స్ డే సందర్భంగా క్రితం నెల మే 13న ఫిలడెల్ఫియాలో తానా మదర్స్ డే సంబరాలు జరిపారు. ఎంతోమంది ఈ వేడుకలో పాలుపంచుకొని ఈ పండుగని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఫిలడెల్ఫియా తాన సభ్యులకి నా కృతజ్ఞతలు.

ప్రతీ ఏటా అమెరికాలో జరిగే స్పెల్లింగ్ బీ పోటీలలో విజేతగా నిలిచిన అభ్యర్థి కార్తీక్ నెమ్మాని మన తెలుగువాడు అయినందుకు మనమందరమూ గర్వించాలి. తానా సభ్యులందరి తరపునా కార్తీక్‌కి అభినందనలు.

చిన్నప్పటి నుండీ అమ్మ అనురాగమూ, ప్రేమా తెలిసినా, నాన్నని గుర్తించేది మాత్రం పెద్దయ్యాకనే. ముఖ్యంగా పనిలో పడి నాల్గు రాళ్లు సంపాదించిడం మొదలుపెట్టినప్పటి నుండీ నాన్న కష్టం అనుక్షణం వెన్ను తడుతూనే ఉంటుంది.

ఇండియాలో ఫాదర్స్ డే, మదర్స్ డే వేడుకలకి అంత ప్రాముఖ్యత లేకపోయినా, ఇక్కడ అమెరికాలో మన పిల్లలకి ఇది ఒక పండగ క్రిందే లెక్క.

మీ అందరికీ ఫాదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు.

జూలై 4న అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు.

మీ
**సతీష్ వేమన**

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ________________________________________________________________

Address: __________________________________________________________________________

Email Address:____________________________________ Phone:_________________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) _________________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ______________________ (Payable to TANA Foundation)

Credit Card Number: _____________________________________________________________

Billing Address: _________________________________________________________________

CV Code: __________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# స్కాలర్‌షిప్‌లకు తానా ఆహ్వానం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు తన వంతుగా సేవలందిస్తోంది. అమెరికాలో చదివే తెలుగు విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్పులు అందిస్తోంది. అన్ని రకాలుగా ఆదుకుంటోంది. తెలుగు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి తెలుగు ప్రజలు, వారి సంతతి గుర్తింపుని కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తోంది.

తెలుగు సాహిత్య, సాంస్కృతిక, విద్యా, సాంఘిక, సేవాచర్చలకు ఓ వేదికగా నిలుస్తోంది తానా. 1977లో ఏర్పాటైన తానా ఇప్పటికీ లాభాపేక్షలేని సంస్థగా తెలుగువారికి విశేషంగా సాయపడుతోంది. ఇప్పుడు ఆ సంస్థ స్కాలర్‌షిప్‌లను అందిస్తోంది.

201819 ఏడాదిగాను డిగ్రీ చదువుకునే విద్యార్థుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. చదువుకునే సామర్థ్యం ఉన్నా ఆర్థిక స్థోమత లేనివారికి అందులోను అమెరికాలో విద్యాభ్యాస్యం చేసేందుకు దరఖాస్తులను పిలిచింది. మొత్తం ఏడు రకాలైన గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్పులను అందించనుంది తానా.

తానా ఫౌండేషన్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్పుల పేరుతో ప్రతి ఒక్క విద్యార్థికి 2000 డాలర్లను అందించనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఉంటున్న తెలుగువారు ఎవరైనా ఈ స్కాలర్‌షిప్పులను పొందవచ్చు. ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లే విద్యార్థులు ఎవరైనా ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే వెసులుబాటు ఉంది.

సెమిస్టర్ ప్రకారం ఒక్కో సెమిస్టర్‌కు 500 డాలర్ల చొప్పున నాలుగు సెమిస్టర్లకు వీటిని అందించనున్నారు. గతంలో విద్యార్థులు చదువుకున్న విద్యను విజయవంతంగా పూర్తిచేసిన వారు మాత్రమే తానా స్కాలర్‌షిప్ అందుకునేందుకు అర్హులు.

అంతేకాదు... నాలుగు యూత్ స్కాలర్‌షిప్‌లను అందించనుంది తానా. ఉత్తర అమెరికాలో హైస్కూలు విద్యను పూర్తి చేసుకుని కాలేజి చదువులకు వెళ్లే విద్యార్థులకు నాలుగు రకాల యూత్ స్కాలర్‌షిప్ లను అందించనుంది తానా. ఒక్కొక్కరికి 1000 డాలర్లను స్కాలర్‌షిప్‌గా ఇవ్వనుంది. తానా ఫౌండేషన్‌కు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది.

మరిన్ని వివరాలకు

**NIRANJAN SRUNGAVARAPU**
Chairman- TANA Foundation
248-342-6872; Chairman@tanafoundation.org




# TANA Mother's Day Celebrations





A mark of respect to each Mother who puts the family moving each day, TANA organized Mothers' Day Celebrations in Downing town, PA on May 13th 2018. The event was coordinated by Philadlephia TANA team and attended by over 300 people.

The event began with prayer songs marking respect towards Motherhood. The songs by Kumar Rani and Deepthi Grandhirendered the thought provoking and scintillating songs that kept the Mothers and kids on the toes. Cultural team ensured the women have fun and high energy in the form of skits, dances and fun filled activities. Marking the occasion all the Mothers cut cake and shared the happy moments together.









Special Thanks to Ravi Potluri (TANA Treasurer), Ravi Mandalapu (Foundaiton Trustee), Harish Koya (Board of Director), New York Lakshmi Moparthi & Swarna Jewels Sateesh Rachamadugu for supporting the event. Sincere thanks to Laxmi Devineni (TANA National Womens Coordinator), Saroja Pavuluri, Suneetha Vagvala, Aparna Vagvala, Bhavani Doppalapudi, Sai Jarugula, Rama Muddana, Satish Tummala, Sambaiah Kotapati, Chalam Pavuluri, Kotibabu Yaganti, Pk Kantheti, Sunil Koganti, Rajeswari, Yaadi Pathkula, Balaji, Sai, Johnmark Alfred, Yeluri Venkata Aditya, Chaithanya Gattu, Sudhakar Kandhayala, Sai Kalyan Chittijallu, Rajasekhar Kukkunoor, Balaji Kari, Madhu etc.



# ‘PRERANA’

## *A ladies fun night organized by TANA*

‘Prerana’ - A ladies fun night organized by TANA occurred on Friday at Saint Thomas Church located in Farmington Hills.

Since there cannot be just one day to celebrate the beautiful role ‘Mother’, TANA initiated the event ‘Prerana’ for all the wonderful women from Detroit to rejoice womanhood and motherhood.

The name Prerana was chosen because every woman is an inspiration and this event have exemplified that in many ways. An absolutely exciting agenda was laid out from start to end by the organizing team to take the audience on a fun roller coaster ride driven by the celebrity guest Shreemukhi- the actress and anchor from India.

The respective guest of honor Lakshmi Devineni addressed the crowd and spoke about the importance of women coming forward and help each other or fellow ladies in need. She introduced the ‘Mahila Raksha’ program in Detroit as well like many other states and proactively indulged in talks with the audience.

The food by Kurry’s restaurant located in Farmington remained the highlight of the evening. They introduced variety of mouthwatering food which not only impressed the beautiful ladies appeal wise but also taste wise. The crowd irrespective of counting on calories enjoyed every bit of it on that lovely evening.

The flawless and a wedding feel decoration was done by the local talent ‘Event For Less’ team. This extra beauty added extra stars to the event and was appreciated by all of them as the ladies walked into the event venue.







The well known DjVic kept the crowd on their foot and made the evening a memorable one for all the ladies in town. Not just that Sky Films and Productions by DjVic again captured the night in their lens and covered their red carpet event beautifully.

The entertainment was emceed by the Shreemukhi who pulled crowd with her voice charm. The local talents, performances, fashion walk and games contributed the most fun for the ladies. On the other side sip and shop let brought them joy of happiness.






All respective community and achievement awards were given away to recognize certain ladies upon categories that they qualified in by TANA. The backbone of the event - TANA Michigan Regional Coordinator Mr. Sunil Pantra was appreciated for all his efforts towards the event. Alongside Anu Karjela, Shirisha Reddy, Priya Pantra, Prathibha Bheemaneni, Swapna Ellendula and Swapna Shetty were awarded for organizing this successful event- PRERANA.

Special vote of thanks was presented to Jogeshwar Rao, Kiran Duggirala, Ravi Dopplapudi, Subhkar Velaga, Vamsi Karumanchi.

Super hit was the only words echoed that evening from the audience. Congratulations to event 'Prerana' team.



# TANA Michigan Chapter Basket Ball Competetions





**TANA** Michigan Team has been working for past few weeks in Organizing Michigan 2018 Sports Events in association with Detroit Telugu Association.

TANA Michigan 2018 Sports event successfully kicked off on 12-May-2018 with Basket Ball Competitions. It was a huge successful event with team registrations closing out within a week they were opened. 10+ teams participated in these Basket Ball Competitions, which was Organized by TANA Committee Members (Joe Peddiboyina, Kiran Chowdary, Ravi Doppalapudi, Vamsi Karumanchi Subhakar Velaga and Venu Babu Chilkuri), Shiva Jujjavarapu who took the lead on Basket Ball Tournament along with Sudheer Bachu (Current DTA President Elect) and Santosh Atmakuri.









This event was Attended by Mr. Gangadhar Nadella (Past TANA President), Mr. Niranjan Srungavarapu( Current TANA Foundation Chairman),Srinivas Koneru Kathy Crawford ( Michigan State Representative from 38th District) and Mrs. Neelima Manne (current DTA President) along with her Executive Committee UN Rao, Srinivas Chittaluri and Jyothi Marupudi. Attendees wished good luck and appreciated Michigan TANA Team lead by Michigan TANA Regional Coordinator Sunil Pantra and congratulated him for conducting sports and other community events. This Event winners and Runners checks are sponsored by Mr. Kalyan of American It, who congratulated all the winners and wishes good luck to all the participants.

TANA Regional Coordinator Sunil Pantra conveyed Thanks to all the Participants and mentioned special Thanks to all the Committee Members/volunteers from TANA and DTA in making Basket Ball Competitions successful.

He further mentioned that TANA Michigan team along with DTA planned to conduct 2 sports competitions every month in the summer of 2018 and would definitely work towards bringing the Michigan Telugu community closer.




# స్పెల్లింగ్ బీ విజేత మనవాడే



ఎప్పుడో 1925లో మొదలైన స్పెల్లింగ్ బీ పోటీ ఇప్పటివరకూ నిరాకంటంగా సాగుతూనే ఉంది; ఒక్క రెండవ ప్రపంచ యుద్ధ సమయం తప్పించి.

గత పదేళ్లుగా అమెరికాలో ఉన్న మన భారతీయులు గెలవడం ఆనవాయితీగా మారింది. ప్రతీ ఏటా వాషింగ్టన్ డి.సి దగ్గర మే లేదా జూన్ నెలలో రెండు రోజులపాటు క్రమం తప్పకుండా జరుగుతుంది.




## కార్తీక్ నెమ్మానికి మనందరి తరపునా అభినందనలు!

ఈసారి, అంటే 2018 సంవత్సరానికి విజేత మెక్కెన్నీ టెక్సస్ నివాసి, 14 ఏళ్ల కార్తీక్ నెమ్మాని విజేతగా నెగ్గాడు. కార్తీక్ తెలుగువారి అబ్బాయి అవడం మనందరికీ గర్వ కారణం.

## రచనలకు ఆహ్వానం

***అమెరికాలో మీ అనుభవాలు, కథలు, పుస్తక సమీక్షలు, వ్యాసాలు వంటి రచనలను ఆహ్వానిస్తున్నాం.***

***వివరాలకు:***

*editor@tana.org*

# Outstanding Community Service Award

Congratulations Dear Ravi Samineni for getting Outstanding Community service award for 2018 from Mr.Navtej Singh Sarna,Indian Ambassadors to the United States. Good job FIA for recognizing/ honoring true Community leader, role model and dedicated Volunteer. Well deserved. Keep doing good work for the community Ravi.











We help kids learn their native alphabet through beautifully designed everyday objects

T-Shirts . Mugs . Totes . iPhone Cases . iPad Cases . Pillows . Posters





# TANA Volleyball and Throwball Tournament

Telugu Association of North America (TANA) in association with Bawarchi restaurant organized its second Annual Volleyball and Throw ball Tournament at Newark, California on 05/12/2018. Other sponsors include SRS Consulting Group, Swagath Indian Cuisine and Sridhar CPA.

There was overwhelming response to the tournament from the community in short notice. There were 3 groups 'Advanced', 'Intermediate' & 'Beginners' for Men, one group for Women, one for youth and one group for 'Throw ball for women'. In total over 32 teams participated in this event, involving more than 250 players. The playing ground was packed with well-prepared players and enthusiastic supporters and fans. The tournament started early morning around 8am and went to till 7pm.

Tournament Organizers ShivSekhar, Vijay, RajaniKanth and Yaswanth thanked all the teams for their participation and continued support in organizing this successful tournament and said the money raised will help in support of various charity events supported by TANA.

Speaking on the occasion Jayaram Komati (A.P. Special representative to North America) said he is extremely happy with the response and congratulated TANA lead-









ership and all the players for their dedication.

Madhu Ravela (TANA RVP), Sreekanth Doddapaneni (TANA Joint Secretary) Sateesh Vemuri (TANA Community Services) and Rajanikanth Kakarla (TANA Sports Chair), thanked all the volunteers who worked really hard in making the event a grand success and gave an update on TANA initiatives in Bay Area.

Rajanikanth Kakarla introduced TANA ad-hoccommittees consisting of Venkat Adusumalli, Venkat Koganti, Yaswanth Kudaravalli, Vinay Parachuri, Umakanth Uppalapati, Lal Venigalla, Ram Thota, Jithendra Kothapalli, Hari Nallamala, KP Srikath, Bhanu Polineni, Mallik Medarametla, JettiVenkat, Krishnamohan Mattapar-thi, Bharath Muppirala, Venkat Kolla.

Madhu Ravela (TANA RVP) thanked Sathish Vemana(TANA President) and Jai Thalluri(Executive Vice President) who helped us to make this event success.

Rajanikanth Kakarla thanked Veeru Vuppala, Sreenivas Veerapaneni, Bhaskar Vallabhaneni, Sudheer Unnam, Suresh Bobburi, Vijaya Aasuri, Prasad Mangina, Kalyan Kattamuri, Srisha Battula, Shiva Kumari, Vinodha and other volunteers in making the event a grand success.









*Book Review*

# Men We Reaped: A Memoir By Jesmyn Ward

**Padma Wundavalli**

> *"We saw the lightning and that was the guns; and then we heard the thunder and that was the big guns; and then we heard the rain falling and that was the blood falling; and when we came to get in the crops, it was dead men that we reaped."*
>
> **-Harriet Tubman**

కొన్నాళ్ల క్రితం ఒక సాహిత్య సదస్సులో, నన్ను కథల గురించి ఏమన్నా మాట్లాడమంటే, ప్రవాస రచయితలు ఇంకా బాగా కళ్లు విప్పార్చి ప్రక్కవారి జీవితాల్లోకి తొంగి చూడాల్సిన అవసరం ఉందని ఓ ఉచిత సలహా పడేశాను. సలహాలివ్వడమే కదా, నాదేంపోయింది! అయితే అది నా నుంచి రావడం ఎంత అన్యాయమో, నా చుట్టూ ఉన్నవాటి పట్ల నేనెంత కళ్లు మూసుకుని ఉన్నానో, ఈ పుస్తకం చదివాకే నాకు తట్టింది. ఇంతకు ముందు ఆఫ్రికన్ అమెరికన్ జీవితాల మీద చాలానే చదివినా, విన్నా ఈ పుస్తకం నన్ను మొహం మీద చరిచినట్టు ఇప్పటివరకూ జరగలేదు.

మిసిసిపీ /టెన్నెసీ బోర్డర్‌లో పదిహేనేళ్లు ఉండి, అక్కడి ఆఫ్రికన్ అమెరికన్స్‌తో (అన్నిరకాల ఉద్యోగాల్లో, అన్ని రకాల ఆర్ధిక సామాజిక స్థితుల్లో ఉన్న వాళ్లతో) చాలా దగ్గరగా పనిచేసినా, ఎప్పుడూ వాళ్ల సామాజిక జీవితాల్లోని ఇబ్బందుల గురించీ కానీ విన్న/చదివిన వాటిలో నిజానిజాల గురించి కానీ నాకూ ఏమీ తెలీదనీ, తెలుసుకునే ప్రయత్నమూ చెయ్యలేదనీ ఇప్పుడు నాకు అనిపిస్తోంది.

ఈ పుస్తకంలో జెస్మిన్, 2000-2004 మధ్య కాలంలో, ఇరవయ్యేళ్లు నిండకుండానే ముగిసిన ఐదుగురు ఆఫ్రికన్ అమెరికన్ యువకుల కథలు చెపుతారు. ఒకరు ఆమె తమ్ముడు. మిగిలినవాళ్లు బంధువులూ, స్నేహితులూనూ. అందరి కథలూ దాదాపూ ఒకటే. అయితే ఇవి కథలు కావు. ముసుగులూ, రంగులూ వెయ్యని నిజజీవితాలు. మసి పుయ్యకుండా, దాపరికాలు లేకుండా నిజాయితీగా చెప్పుకున్న హృదయఘోష. “Men's bodies litter my family history" అంటూ వేదనగా వెళ్లబోసుకున్న ఆక్రోశం. ఒక్కొక్కరి కథా మన గుండెలోతుల్లో తాకి నిస్సహాయుల్ని చేస్తుంది.

మిసిసిపీలోని ఒక చిన్న వూరిలో వారి జీవితాలు, సరైన మగదిక్కు లేని కుటుంబాలు, పేదరికం, వివక్ష, డ్రగ్స్, నిలకడైన ఉద్యోగాలు లేకపోవడం, డిప్రెషన్... ఇవన్నీ తమ జీవితాలని, ముఖ్యంగా యువకులని ఎలా చిద్రం చేశాయో కళ్లకి కట్టినట్టూ వ్రాస్తారు.

తమ కుటుంబాల్లో చాలావరకూ తండ్రులు కుటుంబాలని మధ్యలోనే బాధ్యతారహితంగా వదిలేసిపోతే, తల్లులు కష్టపడి నిజాయితీగా పనులు చేసుకుంటూ పిల్లలని చూసుకోవడం జరుగుతుంది. దీనికి తోడు ఉమ్మడి కుటుంబాలూ, బండెడు పిల్లలూ, టీనేజ్‌లోనే తల్లులయిన కూతుర్లూ చెల్లెళ్లూ... అయినా ఒకరికొకరు ఆసరా. చుట్టపుచూపు తండ్రులూ, వాళ్ల అదనపు కుటుంబాలూ, స్థిరంలేని ఉద్యోగాలూ. ఇంట్లో ఇన్ని సమస్యలు ఉండగా, స్కూళ్లలో ఎదుర్కునే సమస్యలు... వీటిన్నిటి వల్ల పిల్లలు ముడుచుకు

పోవడమో, తిరగబడటమో సాధారణంగా జరిగేది. చదువు మీద శ్రద్ధ లేకపోవడం, డిప్రెషన్, డ్రగ్స్ వైపు మళ్లడం, హైస్కూల్ మధ్యలోనే చదువు మానెయ్యడం తరువాతి పరిణామాలు. వీళ్లు చదువు మీద ఎందుకు శ్రద్ధ పెట్టలేకపోతున్నారో పట్టించుకునే ఓపికా, అవగాహనా ఎవరికీ లేకపోవడం మా దురదృష్టం అంటారు జెస్మిన్.

"Joshua faced a different kind of racism, a systemic kind, the kind that made it hard for school administrators and teachers to see past his easygoing charm and lackluster grades and disdain for rigid learning to the person underneath. Why figure out what will motivate this kid to learn if, statistically, he's just another young Black male destined to drop out anyway? He was never referred to a counselor, never tested for a learning disorder, never given some sort of individual attention that might better equip him to navigate junior high school and high school."

ఆర్థికంగా తండ్రుల ఆసరా లేకపోవడంతో, మగపిల్లల మీద టీనేజ్ నుంచే తమ పోషణ ఖర్చులు సంపాదించుకోవాల్సిన భారం పడేది. దానితో చిన్నా చితకా ఉద్యోగాలు చేసుకుంటూనే, మరోవైపు డ్రగ్స్ అమ్మకాలు సాగించేవారు యువకులు. దానితో వచ్చే రిస్కు, కారణం లేకుండానే కక్ష కట్టినట్టుగా తమని పోలీసులు వేధించడం, ఉద్యోగాల్లో స్థిరత్వం లేకపోవడం వీళ్లల్లో నిరాశనీ, వేదననీ కలిగించేది. అయినా పైకి నవ్వుతూ రికామీగా తిరిగేవారు అందరూ. లోలోపల ఎన్ని మేఘాలు ముసురుకుంటున్నాయో నాకు తెలీనేలేదని ఈమె వాపోతారు.

"Perhaps my father taught my brother what it meant to be a Black man in the South too well: unsteady work, one dead-end job after another, institutions that systematically undervalue him as a worker, a citizen, a human being."

"I never imagined that he carried something darker in him, never saw him when his mood was cloudy and he turned furious or depressed. I was too immature to imagine at the time that the




darkness that I carried from my prepubescent years, that conviction of worthlessness and self-loathing, could have touched others in my community."

పిల్లల్ని పెంచుకోడానికి తెల్లవాళ్ల ఇళ్లల్లో కష్టపడి పనిచేస్తూ, నిజాయితీగా, హుందాగా జీవిస్తూ, పిల్లలని క్రమశిక్షణతో పెంచిన ఆమె తల్లి వ్యక్తిత్వాన్ని కూడా మనం గుర్తించాలి. ఆమె లాంటి తల్లులు ఎంత మందో unsung heroes. ఒక యజమాని కలిగించిన అవకాశంతో, జెస్మిన్ మొత్తం తెల్లవాళ్లే ఉండే ప్రైవేట్ స్కూల్లో చదివారు. అక్కడ ఆమె ఇంకోరకం వివక్షని చూశాను అంటారు. ఎదురొడ్డి హైస్కూల్ చదువు పూర్తి చేసుకుని, Stanfordకి వెళ్లినా, తనను ఏదో రకంగా వివక్ష వెంటాడుతూనే ఉందని అంటారు.

చనిపోయిన ఐదుగురిలో ఒకరు ఆత్మహత్య చేసుకుంటే, ఒకరు ఏక్సిడెంట్లో, ఒకరు డ్రగ్ డీలర్ చేతిలో, ఒకరు డ్రగ్ ఓవర్ డోస్‌తో, తమ్ముడు డ్రంక్ డ్రైవర్ వల్ల చనిపోయారు. వీళ్ల కథలనీ, కలలనీ, ఆశా నిరాశలనీ, పోరాటాల్నీ, క్రుంగుబాట్లనీ జెస్మిన్ ఎంతో ఆర్తిగా చెపుతుంటే, మనం అక్కడే ఉండి ప్రత్యక్షంగా చూస్తున్నట్టే ఉంటుంది. 'మా జాతి మొత్తానిదీ ఒకటే

బాధ. సమాజం మాకు ఎవరి మీదా నమ్మకం కలిగించ లేదు, చివరికి మామీద మాకు కూడా,' అంటారు.

"My entire community suffered from a lack of trust: we didn't trust society to provide the basics of a good education, safety, access to good jobs, fairness in the justice system. And even as we distrusted the society around us, the culture that cornered us and told us were perpetually less, we distrusted each other. We did not trust our fathers to raise us, to provide for us. Because we trusted nothing, we endeavored to protect ourselves, boys becoming misogynistic and violent, girls turning duplicitous, all of us hopeless."

ఒకరి తర్వాత ఒకరుగా యువకులు చిన్న వయసులో రాలిపోతుంటే తన వాళ్లని ఎలా రక్షించు కోవాలో తెలీని అసహాయతతో క్రుంగిపోవడం మనల్ని కలత పెడుతుంది.

ఇన్ని మరణాలను తట్టుకుని నిలబడటం ఒకెత్తు. తమ్ముడి మరణానికి కారణమయిన తెల్లాయన, కేవలం రెండేళ్ల జైలు శిక్షతో, అదీ శిక్ష పూర్తిగా అనుభవించకుండానే బయటపడటంతో విపరీతమయిన డిప్రెషన్‌లోకి వెళ్లారు ఈమె. 'ఇదీ నా తమ్ముడి, ఒక నల్లవాడి, ప్రాణం ఖరీదు' అని విలవిలలాడిపోతుంది. ఆ డిప్రెషన్, survivor's guilt, ఏమీ చెయ్యలేని నిస్సహాయతతో ఆత్మహత్య చేసుకోవాలనే కోరికని అణచుకోడానికి ఆమె చేసిన ప్రయత్నాలు చదువుతుంటే బాధతో మనసు మెలి తిరుగుతుంది. 'నా వాళ్లని రక్షించుకోవడంలో సమాజంతో పాటూ మేమూ ఓడిపోయాము. ఆ విషాదం మిమ్మల్ని ఎప్పటికీ వీడదు,' అంటారు.

"Grief doesn't fade. Grief scabs over like my scars and pulls into new, painful configurations as it knits. It hurts in new ways. We are never free from grief. We are never free from the feeling that we have failed. We are never free from self-loathing. We are never free from the feeling that something is wrong with us, not with the world that made this mess."

జెస్మిన్ తమ జీవితాలలోని విషాదాన్నీ, చీకటినీ క్లుప్తంగా ఇలా చెప్తారు.

"We tried to outpace the thing that chased us, that said: You are nothing. We tried to ignore it, but sometimes we caught ourselves repeating what history said, mumbling along, brainwashed: I am nothing. We drank too much, smoked too much, were abusive to ourselves, to each other. We were bewildered. There is a great darkness bearing down on our lives, and no one acknowledges it."

జాతి వివక్ష, పేదరికం నిండిన వారి జీవితాల గురించి మనకు చాలా తెలుసనుకుంటాం. అసలేమీ తెలీదని ఇపుడు తెలుస్తుంది మనకి. ఒకవైపు ఇంత అసామాజిక న్యాయం జరుగుతుంటే, అన్ని భోగాలూ అందుబాటులో ఉన్న మనం తప్పు చేస్తున్నట్టు అనిపిస్తుంది. అసలు ఈ పుస్తకాన్ని స్కూల్లో పాఠంగా పెడితే, పిల్లల్లో మానవత్వం, సహానుభూతి పెరుగు తుందేమో అనిపిస్తుంది నాకు. అలాగే జాతి పేరు పెట్టి చులకనగా మాట్లాడే పెద్దవాళ్లు కూడా, తెలుసుకుని సిగ్గుపడాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. ఇది చదివి తీరాల్సిన పుస్తకం. పిల్లల చేత తప్పక చదివించాల్సిన పుస్తకం. ఈవిడదే మరో పుస్తకం 'Salvage the Bones' నేషనల్ బుక్‌ట్రస్ట్ అవార్డ్ పొందింది. ❊

***An ardent reader and fan of books, Padmavalli Vundavalli runs a Telugu blog "paDamaTi kOyila". She wrote many book reviews and essays in Telugu on various books, especially short fiction and novels.***





# దిగులు మేఘం

డా॥ భీంపల్లి శ్రీకాంత్

అక్కడ...
క్షణాలు యుగాలుగా గడిచిపోతుంటాయ్
రోజులు హారతికర్పూరంలా
ఆవిరవుతుంటాయ్

అక్కడ... ప్రతి ఒక్కరి ముఖంలో
ఆందోళనల ఎదురుచూపులే
ఆరోగ్యంగా ఉండాలనే ఆరాటాలే

ఎవరో... ఎక్కడివారో... ఏ ప్రాంతంవారో...
అక్కడ బంధువుల కోసం
ఎదురుచూస్తుంటారు
ఆరోగ్యసంజీవులై రావాలని
ఆత్రుతపడుతుంటారు
గుండెభారంతో శ్వాసను అదిమిపట్టుకుని
ప్రతిరోజు బాధల బరువును మోస్తుంటారు
నిత్యం వేయికళ్లతో ఎదురుచూస్తూనే
వైద్యులను క్షణక్షణం పలకరిస్తుంటారు
వాళ్ల చిరునవ్వుతోనే సమాధానమిస్తూ
ఏమీ కాదన్నట్లు భరోసా ఇస్తుంటారు

ఇక్కడ గుండెల్లో ఏదో బాధల ముళ్లు
రోజూ కెలుకుతూనే ఉంటుంది
మనిషికి మానని గాయమై
మానసికరోగమై అల్లుకుంటుంది

అక్కడ... నిరీక్షించడమంటే
మరో లోకంలో జీవించడమే
నరకానికి నకలులా మారిపోయి
జీవచ్ఛవంలా బతుకును సాగించడమే

అక్కడ... ఉదయస్తమయాలు
కాలాన్ని హరిస్తూనే ఉంటాయి
రోగులు బతుకుజీవుడా అంటూ
క్షణాలను లెక్కిస్తూనే ఉంటారు

అక్కడికి వెళ్లాలంటే
కాసింత గుండెధైర్యాన్ని పట్టుకెళ్లాలి
అక్కడే ఉండిపోవాలంటే
నిన్ను నువ్వు మరచిపోవాలి




# కాదేదీ బిజినెస్ కనర్హం

తాడికొండ శివకుమార శర్మ



పుట్టింది, చదివింది గుంటూరులో. ఐఐటి మద్రాస్‌లో బి.టెక్ చేశాక రట్గెర్స్ యూనివర్సిటీ, న్యూజెర్సీలో మాస్టర్స్, పిహెచ్.డి. చేశారు. భార్య మల్లిక, పిల్లలు విరించి, మహతిలతో ఇరవయి ఏళ్లుగా వాషింగ్టన్ డి.సి. దగ్గర్లో ఉంటున్నారు. యాభైకి పైగా కథలు, నాటకాలు రాశారు. కొన్ని కథలు బహుమతులు అందుకొన్నాయి. నటించడం, కర్ణాటక సంగీతం పాడడం అభిరుచులు.

**email:**
**tksksarma@gmail.com**



నేను బిజినెస్ మేన్ని కావాలన్న మా ఆవిడ కోరిక నేను రిటైరైన తరువాత మాత్రమైతేనేం, తీరబోతోంది.

అప్పటిదాకా పండుగలకి మాత్రం- ముఖ్యంగా జనవరి ఒకటోతారీకున గుళ్లో అడుగుపెట్టే ఆవిడ భక్తి ఇంట్లో ఎప్పటినించో వున్న దేవుడి విగ్రహాలకీ, ఫొటోలకీ రోజూ పూజలు చేసేదాకా ఎదిగిపోయింది. 'పిల్లలు ఎదుగుతున్నప్పుడు వాళ్లపనులతోనే సరిపోయేది రోజంతా. ఇప్పుడు తీరిక దొరికింది, అంతే!' అని నేను ఏమీ అనకుండానే సమర్థించుకునేదాకా వచ్చింది. పిల్లల్లో ఆఖరివాడు కాలేజీ చదువుకని బయటికి వెళ్లిన పదేళ్ల తరువాత ప్రత్యేకంగా ఇప్పుడు తీరిక దొరకడం నాకేగాక మీక్కూడా ఆశ్చర్యం కలిగించక మానదు. ఆవిడ ఉద్యోగం చెయ్యడం కోసం బయట అడుగు పెట్టినదెప్పుడూ లేదని నేను సవినయంగా మనవి చేసుకుంటాను.

మా పెళ్లయిన దగ్గర్నుంచీ ఆమె చిరాకుపడ్డ మా నాన్న దైవభక్తి ఆయన పోయిన పది సంవత్సరాల తరువాతనైతేనేం ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుని ఆయన ఫొటో మా ఇంట్లో గోడమీద కెక్కడానికి సహాయపడ్డది.

"దేనికయినా సమయం రావాలి!" అన్నాడు విఠల్జీ.

విఠల్జీ మీద ఆవిడకి విపరీతమయిన నమ్మకం. పిల్లాడి ముఖంలో వర్చస్సుంది (నాకన్నా వయసులో పదేళ్లు చిన్నవాళ్లు కుర్రాళ్లుగానూ, ఇరవయ్యేళ్లు తక్కువయితే చిన్నపిల్లలుగానూ, నా వయసులో సగం ఉంటే పసిపిల్లలుగానూ నాకు అనిపిస్తారు). అయితే నేం, విఠల్జీ నా చేతిలో అయిదువేల డాలర్లు పెడు తున్నప్పుడు ఆవిడ మొహమ్మీద అంతకన్న వెలుగొ చ్చిందని నేను ప్రమాణంచేసి చెప్పగలను. అమెరికాలో పాదపూజలకి ఆహ్వానాన్నందుకుని విఠల్జీ ఒక గృహస్థు ఇంట్లో అడుగుపెట్టాలంటే కనీసం అయిదువేల డాలర్లు ఆ గృహస్థు ఆయనకి సమర్పించుకోవాలి. అలాంటిది, విఠల్జీ ఆ మొత్తాన్ని నాకు ఇవ్వడమా! ఆయన నాకు పాదాభివందనం చెయ్యడం మాత్రం గుర్తులేదు శాంతికి- అదే, మా ఆవిడకి. అయినా, విఠల్జీ నాకు పాదాభివందనం చేస్తే నాకు ఆయుక్షీణ మని చెప్పి ఆయన చేసి వుండడని వాదిస్తుంది కూడా!

సత్యంగారింట్లో విఠల్జీకి జరిపే పాదపూజకి ఆహ్వానం వస్తే వెళ్లాము శాంతీ, నేనూ. మేం వెళ్లేసరికి సత్యంగారిల్లు భక్తసమూహంతో కిటకిట్లాడిపోతోంది. వాళ్లు నేలమీద కూర్చుని లలితాసహస్రనామాలు చదువుతున్నారు. నాకు అవి నోటికి ఎలానూవచ్చు గనుక నేనూ గొంతు కలిపాను. ఎంతోకాలంగా అల వాటయిన నామాలతో నోరు తన పని తాను చేస్తుంటే, కళ్లు చుట్టూ పరిశీలించాయి. భక్తులకు సౌకర్యంగా ఉంటుందని లివింగ్రూంలో ఒక మూలగా జరిపిన సోఫా మీద కూర్చుని వున్నారు విఠల్జీ. నెరుస్తున్న పొడుగైన శిరోజాలు, బాగా పెరిగి నెరుస్తున్న గడ్డమూ, కాషాయవస్త్రాలూ, మెళ్లో రుద్రాక్షమాలా- అంతా స్టాండర్డ్ స్వామీజీ గెటప్. అయితే, ఈయన మోడర్న్ స్వామీజీ అనడానికి ఆధారం చేతిలో వున్న సెల్ఫోన్. అది ఊరికేనే కూర్చోలేదు, ఆయన మాటలని ఎక్కడికో చేరవేస్తోంది. ఆయన రెండో చెయ్యి గడ్డాన్ని నిమురుతోంది. పాదాలు పూజలు అందుకుంటు న్నయ్. కళ్లు చుట్టూ భక్తసమూహాన్ని పరికిస్తున్నయ్. తెలిసిన మొహం కనిపించినప్పుడల్లా, గడ్డాన్ని నిమిరే చెయ్యి గాల్లోకి లేచి వాళ్లని గుర్తుపట్టానని చెబుతోంది. పాదపూజ చేస్తే అంగావధానం ఫ్రీ అన్నట్లుగా వుంది ఆయన్ని చూసేవాళ్లకి.

పూజలు అయిన తరువాత పాటలు వచ్చిన వాళ్లని పాడమన్నారు. ఓ ఇద్దరు ముగ్గురు పాడిన తరువాత 'పాహిమాం శ్రీ రాజరాజేశ్వరీ' అన్న కీర్తనని పాడాను. 'స్వామీజీ మీవైపే చూస్తూండిపోయారు మీరు పాడుతున్నప్పుడు,' అన్నది శాంతి పాట పూర్తయిన తరువాత నా చెవిలో.

భక్తసమూహంతో కలిసి ప్రసాద భోజనం చేసిన తరువాత 'వెళ్లొస్తాం,' అని సత్యంగారితో చెప్పి బయలుదేరబోతుంటే, "మీరాగదిలోకెళ్లి రెండు

నిముషాలు వెయిట్ చెయ్యండి. మీ అదృష్టం. ఇంత మందిలో స్వామివారు మీతో మాట్లాడాలంటున్నారు,'' అన్నారు సత్యంగారు.

నేనూ, శాంతీ పక్కగదిలోకెళ్లి ఎందుకో అర్థం కాక మొహాలు చూసుకుంటూ అరగంటకి పైగా నిరీక్షించవలసివచ్చింది. చివరకి, ఆయన గదిలోకి అడుగుపెడుతుంటే లేచి నిల్చున్నాం.

“ఆలస్యమయింది, క్షమించాలి!'' అంటున్న ఆయన గొంతు నాకు పరిచయమయినదిగానే అనిపించింది. ఆయన గది తలుపు వేస్తుంటే కలిగిన ఆశ్చర్యం కాస్తా ఆయన నా కాళ్లమీద పడేసరికి షాక్‌గా మారిపోయింది.

“మీరు పెట్టిన భిక్ష ఈ జీవితం,'' అన్నాడాయన. లేచి నిల్చొని, నా చేతిలో డబ్బులు పెడుతూ, “గురు దక్షిణ,'' అని కూడా కలిపాడు.

పరీక్షగా అతని మొహంలోకి చూసి, “కృష్ణ మూర్తీ!'' అన్నాను సంభ్రమంగా.

“మీ దయవల్ల మా కుటుంబం ఒక కొలిక్కి వచ్చింది. మా అబ్బాయి ఇప్పుడు నా మేనేజర్. మా ఆవిడ ఇప్పుడు నాతోనే ఉంటోంది. అసలు నేను మీ దగ్గరకు వచ్చి ఇచ్చుకోవాలి ఈ గురుదక్షిణ. కానీ నా స్కెడ్యూల్ చాలా టైట్‌గా, బిజీగా వుంది. నెల రోజుల అమెరికా పర్యటన తరువాత సింగపూర్, ఆ తరువాత మలేషియా వెళ్లాలి. మీరిక్కడికి రావడం నా అదృష్టం. నన్ను కార్లల్లో తిప్పుతున్న వాళ్లని మీ ఇంటికి తీసుకెళ్లమంటే ఎందుకని అడుగుతారని ఆ ధైర్యం చెయ్యలేదు,'' అన్నాడు కృష్ణమూర్తి.

“అయిదువేలు,'' అన్నది శాంతి కార్లో ఎక్కగానే డబ్బులెల్లెక్కపెట్టి. అంత డబ్బు నాకు అనాయాసంగా ఇచ్చాడంటే అతను ఎంత సంపాదిస్తున్నాడో ఊహించ గలను.

“దేనికన్నా దైవానుగ్రహం ఉండాలి,'' అన్నది శాంతి. కృష్ణమూర్తి- అదే, వితల్జీ మాత్రం, “రావుగారి అనుగ్రహం'' అనడం నాకు బాగా గుర్తు.

“లేకపోతే, అమెరికాలో వుండి తిరిగి ఇండియా వెళ్లినవాడు సన్నాసి అవుతాడని ఎవరయినా అను కుంటారా?'' అని జోడించింది.

“సన్నాసి కాదు, సన్యాసి,'' లాభంలేదని తెలిసినా కరెక్టు చేశాను. కృష్ణమూర్తి భార్య మాత్రం అతణ్ణి సన్నాసనే అన్నది. పిల్లలు కూడా తల్లికి వంత పాడారు.



ఐటీ అంటూ అందరూ అమెరికా వచ్చి రెండు చేతులా సంపా దిస్తుంటే అతను మాత్రం బెంచీ మీద ఎక్కుతూ, దిగుతూ, ఎక్కి నప్పుడు జీతంలేక, దిగినప్పుడు ఇండియా మేనేజర్లు ఆ ఇచ్చేదేదో సరిగా ఇవ్వకపోవడంవల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాడు. తెలిసినవాళ్ల పిల్లలకి బేబీ సిటింగ్ చేస్తూ అతని భార్య కొద్దిగా సంపాదిస్తుండేది. హైదరాబాద్‌లో ఉన్న మంచి ఉద్యో



గాన్ని వదిలేసి ఇక్కడికి వచ్చిన తరువాత, తిరిగి వెడదామనే అతని ప్రతిపాదనని అతని భార్యా, పిల్లలూ తోసిపుచ్చారు. మొదట అతనూ, ఆ తరువాత అతని విశేషాలూ నాకు తెలియడానికి కారణం నాకొచ్చిన మంత్రాలు.

అంటే, నేనేదో మంత్రాలతో అతని వివరాలని కనుక్కున్నానని కాదు. ఒకరోజున గుళ్లో అభిషేకం జరుగుతున్నప్పుడు నేను కూడా గొంతు కలిపి చదవడం, ఆ తరువాత నేను శాంతితో తెలుగులో మాట్లాడ్డం విని, నా దగ్గరకొచ్చి, “నాకు ఆ మంత్రాలు నేర్పుతారా?'' అనడిగాడు.

అవి మానాన్న నాకు పెట్టిన భిక్ష. కొడుకు పైకి రావాలి అన్న కోరిక ఆయనకి ఉన్నా, అది వేదాలు నేర్చుకోవడంతో మాత్రమే జరిగేది కాదని ఆయనకి తెలిసినా వాటిని నాకు చిన్నప్పుడే మొదలుపెట్టి నేర్పించారు. హైస్కూల్లో చదువుతున్నప్పుడు మా తెలుగు ఉపాధ్యాయుని ప్రోద్బలంతో ప్రతీ ఏడాదీ రామనామక్షేత్రంలో శ్రీరామనవమినాడు జరిగే పోటీ లలో పాల్గొనడానికి భగవద్గీతలోని దాదాపు పద్దెనిమిది అధ్యాయాలనీ, వాల్మీకి రామాయణంలోని కొన్ని సర్గలనీ కంఠస్థం చేశాను. ఆ పోటీలల్లో మొదటి బహుమతుల నందుకున్నాను కూడా. కృష్ణమూర్తి పరిచయంతో అతని జిజ్ఞాసతో అవన్నీ బయటికి వచ్చాయి. పిల్లలు హైస్కూలు చదువులకొచ్చేసరికి వాళ్లు నా మానాన నన్ను వదిలెయ్యడంతో పాత పుస్తకాలని దుమ్ము దులిపీ, కొత్తపుస్తకాలని అధ్యయనం చేసీ చాలా విషయాలని తెలుసు కున్నాను, వాటినతనితో చర్చిం చాను.

అలా అయిదారేళ్లు గడిచిన తరువాత గ్రీన్‌కార్డ్ వచ్చినందుకు అతని కుటుంబం సంతోషించింది. పిల్లలు అతన్నెదిరించీ, చదువు లని అశ్రద్ధ చేస్తూ మెక్ డొనాల్డ్స్ ఉద్యోగాలు మొదలుపెట్టారు- అలా సంపాదించే డబ్బులని వాళ్లకి కావలసి వచ్చినట్లు ఖర్చు పెట్టుకో వచ్చునని.

రోజుకోసారి మా ఇంటికొచ్చే కృష్ణమూర్తి వారం రోజులపాటు రాకపోవడంతో, అతని ఆరోగ్యం బాగా లేదేమోనని అనుమానించి వాళ్లింటికి ఫోన్ చేశాను. ఎక్కడికయినా వెళ్లేటట్లయితే నాకు తప్ప కుండా చెప్పేవాడు. వాళ్లబ్బాయి గామోసు ఫోన్ తీశాడు. 'హి ఈజ్ నాట్ హియర్,' అన్నాడు. ఆపైన కొన్నాళ్లకి, వేరేవాళ్ల ద్వారా తెలిసింది- అతను మాత్రం ఇండియా వెళ్లిపోయాడని. తరువాత అతణ్ణి చూడడం ఇదే!

“అతనికి దైవానుగ్రహం ఉన్నది,'' అన్నది శాంతి. అతను మాయింటి కొచ్చినప్పుడు మా యింట్లో జరుగుతున్న కార్యక్రమాన్ని 'వేదఘోష' అనేవాళ్లు ఇంకొకళ్లయితే. 'ఏమిటో ఈ గోల!' అని విసుక్కున్నది ఈ శాంతే. పైగా, ఇప్పుడంటుందీ, “యాభయ్యేళ్లుగా మీకు చేతకానిది మీ దగ్గర ఇట్టే అయిదేళ్లల్లో నేర్చేసుకున్నాడు, చూడండి- రెండు చేతులా ఎట్లా సంపాదిస్తున్నాడో!'' అని.

పాపం, మా నాన్న మాత్రం నేను అమెరికా రావడమే దైవానుగ్రహమనుకొన్నారు! రిటైరైందాకా ఏ ఒడుదుడుకులూ లేకపోవడమే దైవానుగ్రహమను కొన్నాను నేను!!

కృష్ణమూర్తికి 'అమెరికా స్వాములవా'రని పేరున్న దని మా బావమరిది ప్రసాద్ చెప్పాడు ఇండియా నించీ స్కైప్‌లో. ఒక గుళ్లో పూజారి చదువుతున్న మంత్రాల్లోని తప్పులని అక్కడ గడ్డం పెరిగి, మాసిన బట్టలతో వున్న ఒకాయన సరిచేసేసరికి చుట్టుపక్కల వున్న భక్తులు ఆశ్చర్యపోయార్ట. ఆయనకి వేరే ఇల్లేదీ లేదని తెలుసుకున్న తరువాత ఒకపూట భోజనం పెడితే చాలు, చక్కగా ప్రవచనం చెప్పే అతని వాగ్ధాటికీ, ఇచ్చే వివరణలకీ ముగ్ధులయ్యారట.

'ఇండియాలో ఏ స్వాములు ఇప్పుడు ఇలా చెబుతున్నారు? వాళ్లకి డబ్బులమీద యావ తప్ప ఇంకేం ఉండదు,' అనుకుంటూ ఈయన ప్రవచనాలని వినడానికి ఎగబడ్డార్ట. పేరున్న స్వాములయితే సామాన్య ప్రజలకి అందుబాటులో ఎలాగా ఉండరు. ఆయనని అందుబాటులో ఉంచుకున్న వాళ్లకి స్వాముల ప్రవచనాల మీద కాక వాళ్లు సృష్టించగల స్వర్గాలమీదే ఆసక్తి అంతాను! అయితే, వీధి చివర చిన్నగుడిలో మొదలుపెట్టిన ఈ స్వాములవారు కూడా అనతికాలంలోనే ఒక ఎన్నారై చెవినబడి, సింగపూర్ రమ్మనడంతో ఆయన దశ తిరిగిందట. ప్రవచనాలకి పేరు పొందిన విఠల్జీ ఉపన్యాసాలని కాకుండా ఆయన పాదాలని మాత్రం కోరిన సత్యం గారిది రాముని చెప్పుల మీద భరతుడి భక్తి అయితే కావచ్చేమోగానీ మంచి మాటలని వినే అవకాశాన్ని ఆయన ఆరోజు వాళ్లింట్లో చేరిన ఎవరికీ లేకుండా చేశారనిపించింది.

"ఆయన కొచ్చినవన్నీ మీరు నేర్పించినవేగా! మీరామాత్రం సంపాదించలేరా?" అన్నది శాంతి.

"నన్ను సన్యాసం పుచ్చుకోమంటావేమిటి, కొంపదీసి?" అన్నాను.

"బిజినెస్ పెట్టు బావా," అన్నాడు ప్రసాద్.

"ఏం బిజినెస్సు?" అన్నాను ఆశ్చర్యపోతూ.

"సన్యాసులని తయారుచేసేది," అన్నాడు ప్రసాద్.

"ఒరేయ్, నిన్ను మీ ఆవిడ, నన్ను మీ అక్కయ్యా ఎప్పుడో సన్యాసులని చేసేశారు, నా ప్రమేయమేమీ లేకుండా," అన్నాను.

"అదికాదు బావా. ఇప్పుడు చూడు, ప్రతీ ప్రొఫెషన్‌కీ ఒక డిగ్రీయో, సర్టిఫికెటో అవసరం ఉన్నదా, లేదా? వాటి అవసరం లేనిదల్లా అడుక్కోవడానికీ, రాజకీయ నాయకుడవడానికీ, సన్యాసి అవడానికీని. మొదటివాళ్లకి డబ్బులేదు. రెండవ కేటగిరీకి డబ్బు కుప్పలుకుప్పలుగా ఉంటుంది, లేకపోతే ఆ కుప్పల ఆచూకీని, అక్కడికి చేరే మార్గాలనీ ఎలాగోలా పట్టుకొంటారు. కానీ, ఈ సన్యాసులుంటారే, ఎక్కణ్ణుంచొస్తారో తెలియదు. వాళ్లకెంత తెలుసో ఎవరికీ తెలియదు, తెలుసుకోవాలన్న ఆసక్తీ ఎవరికీ ఉండదు. వాళ్ల చుట్టూ చేరే భజన బృందం ఎంత పరపతి వున్నదయితే ఆ స్వాములకి అంత పేరొస్తుంది. పేరొస్తున్న కొద్దీ చుట్టూ చేరే భజనబృందం ఇంకా పరపతి కలిగినదవుతుంది."

"అదంతా సరే. ఇంతకీ నన్నేం చెయ్యమంటావ్?"

"సన్యాసి ట్రైనింగ్ సెంటర్ పెట్టు," అన్నాడు ప్రసాద్.

"అంటే?" అన్నాను అర్థంకాక.

"అందుకే మిమ్మల్ని సన్నాసి అనేది!" అన్నది శాంతి ప్రేమగా నా మెడ చుట్టూ చేతులేస్తూ. తన కళ్ల ముందు అప్పుడే కనకవర్షం కురవడం మొదలుపెట్టింది. "మీరు కృష్ణమూర్తికి ఏం నేర్పారో అవే ఇంకొంతమందికి నేర్పండి, డబ్బులు తీసుకుని," అన్నది.

"డబ్బులకి ఈ పరిజ్ఞానాన్ని అమ్ముకోమంటావేమిటి?" అన్నాను.

"ఏం, బిల్ క్లింటన్ ఒక గంటసేపు ప్రసంగించడానికి లక్షడాలర్లు తీసుకుంటాట్ట! ఓడిపోయిన ప్రెసిడెన్షియల్ కాండిడేట్లు కూడా కనీసం పాతికవేల డాలర్లు తీసుకుంటార్ట. కాపిటలిస్ట్ దేశంలో నలభయ్యేళ్లకి పైగా వుండి నేర్చుకున్నదిదేనా? అయినా,




ఇండియాలో సంగీతమో, నాట్యమో నేర్చుకొచ్చి, అమెరికాలో ఒకపక్క సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూనే రెండోపక్క ఆదాయం కోసం పిల్లలకి వాటిని డబ్బులు తీసుకుని నేర్పుతున్నప్పుడు మీరు సన్యాసులని తయారుచేస్తే తప్పేమిట్టా?'' అన్నది నడుం మీద రెండు చేతులూ పెట్టుకుని నన్ను నిలదీస్తూ. ఆ ఫోజుకి చేరిందంటే ఇంక తనకి ఓపిక నశించినట్లే.

అయినా శాంతి మాటల్లో నిజం లేకపోలేదని పించింది. ఆయన నేర్పిన విద్య కూడా డబ్బు గడించ డానికి తోడ్పడుతోందంటే- అది కూడా డాలర్లల్లో మా నాన్న కూడా అడ్డం చెప్పేవారు కాదని నాకు నమ్మకం కలిగింది. పాతకాలంలో రాజులు ఇచ్చిన సంభావన లకీ వీటికీ తేడా ఏమున్నది? అప్పుడు ఆశించారు, ఇప్పుడు ముందే అడిగి తీసుకుంటాను, అంతేగా!

"ఎంత ఛార్జ్ చేస్తావేమిటి?'' అన్నాను.

''అయిదువేల దాలర్లు,'' అన్నది శాంతి పుటుక్కున.

పెద్దగా నవ్వాను. "అయిదువేల డాలర్లు. రెండు న్నర లక్షల రూపాయలు. వీటినాశిస్తోంది భారతదేశం లోని వాళ్ల దగ్గర్నుంచీ,'' అన్నాను.

"అమెరికా స్వామి వితల్జీని చూసిన తరువాత కూడా ఆమాత్రం ఛార్జ్ చెయ్యకపోతే మీకు పవర్ లేదనుకుంటారు. అయిదువేలకి నయాపైసా తగ్గేది లేదు,'' అన్నది శాంతి లక్ష్మణరేఖ గీస్తూ.

"బావా! ఇండియా సంగతి నువ్వు మర్చిపోయి నట్లున్నావ్. ఉచితంగా చెబుతానంటే రారు. నామినల్ ఫీజు ఛార్జ్ చేస్తానంటే శ్రద్ధగా వినరు. విపరీతంగా ఛార్జ్ చేస్తే, సత్తా వుండబట్టే నువ్వంత ఛార్జ్ చేస్తున్నావని నమ్మి తోసుకుంటూ వస్తారు. ఇంకొకటి గుర్తుంచుకో. మనది కర్మభూమి. మంచి జరిగితే మన అదృష్టం. కాకపోతే ప్రయత్నలోపమేమోనని కూడా ఆలోచించ కుండా మనకలా రాసిపెట్టి వుందని నమ్ముతాం. అందువల్ల నీకు డబ్బూ ఆ పైన మంచి పేరూ తప్పితే చెడ్డపేరు రావడమనే ప్రశ్నే లేదు. సరిగ్గా చెప్పలేదన్న నింద నీ ఛాయలకి కూడా రాదు.''

"అంత డబ్బు ఖర్చు పెట్టేవాళ్లు రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ గూర్చి ఆలోచించరా? సన్యాసి అయినా గానీ రెండు చేతులా డబ్బు గడించగలరన్న హామీ ఏముంది?'' అన్నాను.

"లక్షల్లక్షలు తీసుకున్న సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్

సెంటర్లు తరువాత ఉద్యోగాలు వస్తాయ్యని హామీ లిస్తున్నారేంటి? ఇదీ అంతే,'' అన్నది శాంతి.

"బకరాలెలా వస్తారు?'' అప్రస్తుతన్యాసం చేస్తూ అడిగాను.

"మీ వృత్తిమీద గౌరవం మీరే చూపించకపోతే ఇంకెవరు చూపిస్తారు? వాళ్లని స్టూడెంట్సనో లేక ట్రైనీలనో అనడం మొదలుపెట్టండి.'' కోప్పడింది శాంతి.

"అడ్వర్టయిజ్‌మెంట్ ఇద్దాం,'' అన్నాడు ప్రసాద్.

"ఏమని? సన్యాసులని తయారుచేస్తామనా?'' అన్నాను వ్యంగ్యంగా.

"యస్. నీ స్టార్ స్టూడెంట్ ఫోటో వేద్దాం. రిజల్ట్స్ గారంటీ అని చెబుదాం.''

"నాయనా, ప్రసాదూ! నేను విరక్తిని తయారు చెయ్యలేదు బాబూ. కృష్ణమూర్తికి నాకు తెలిసినవి చెప్పానంతే. అతన్ని సన్యాసిగా మార్చింది వాళ్లింట్లో వాళ్లు. ఆ ఘనత వాళ్లకి దక్కాలి,'' అన్నాను.

"ఆమాత్రం సహకారం ఇవ్వని కుటుంబమెక్కడున్నదో చూపించు! భగవద్గీతలో కృష్ణుడేమన్నాడు? కర్మణ్యేవాధికారస్తే- అనికదా?''

"కృష్ణమూర్తి అయిదారేళ్లు శిష్యరికం చేశాడు,'' అన్నాను, ఈ ట్రైనింగేదో అంత త్వరగా తెమిలేది కాదని పుల్లనడ్డం వేస్తూ. ఇప్పుడంతా ఇన్‌స్టెంటేనియస్ గ్రాటిఫికేషన్ కావాలి కదా ప్రజలకి! ఏదో ఇంకా పిల్లలని కనడానికి నవమాసాలు మోయాలంటే ఒప్పుకొంటున్నారు. దాన్ని కూడా తొందరగా తెమల్చడానికి రీసెర్చ్ చెయ్యమని ప్రజలు నినాదాలు చేసే రోజులు దగ్గర పడుతున్నాయని నా నమ్మకం.

"అప్పుడయితే మీరు ఉద్యోగం చేసేవారు కాబట్టి రోజూ ఒక గంటసేపు పాఠం చెప్పేవారు. ఇప్పుడు రోజంతా ఖాళీయేగా! రోజుకు పదిగంటలు- కాకపోతే పదహారు గంటలు చెప్పండి,'' ఆజ్ఞాపించింది.

"ఒక సెమెస్టర్- మహా అయితే ఆర్నెల్ల సిలబస్ పెట్టు,'' అన్నాడు ప్రసాద్.

"సిలబస్సా?'' అన్నాను ఆశ్చర్యపోతూ.

"అదే బావా, నీకొచ్చిన వేదమంత్రాలతోబాటు భగవద్గీత, రామాయణాల్లోంచి కొన్ని శ్లోకాలూ, భారత, భాగవతాల్లోంచీ, తిరుపతి వెంకటకవుల పాండవోద్యోగవిజయాల్లోంచీ కొన్ని పద్యాలూ చెప్పు- ఉషశ్రీగారి రామాయణం, భారతాల సీడీలని నీకు పంపిస్తాను, అవసరానికుంటయ్. ఇంకా పిట్టకథలూ- అవునూ, నీకవి కొన్నయినా వచ్చా?''

"ఏవో, ఒకటి, రెండు,'' నసిగాను.

"అలా అయితే లాభంలేదు. ఇక్కడో రీసెర్చ్ వింగుని ఏర్పాటుచేస్తాను. వాళ్లు పాత చందమామలనీ, బొమ్మరిల్లులనీ వెదికి మనకి కావల్సినవన్నీ అందిస్తారు.'' మహా ఉత్సాహంగా చెప్పుకుపోతున్నాడు. "నీకు సంగీతజ్ఞానం కూడా ఉన్నది గనుక భజనలనీ, రామదాసు, అన్నమాచార్య కీర్తనలనీ కూడా సిలబస్‌లో పెట్టు,'' అన్నాడు.

"సరే! ఓ పర్ణశాలని రెంట్ చెయ్యి, హైదరాబాద్ ఔట్‌స్కర్ట్స్‌లో'' అన్నాను, ఇక్కడ భరించలేని చలి కాలాన్ని ఆ మిషతోనైనా తప్పించుకోవచ్చుగదా అని ఆశిస్తూ.

"మీ మొహం! ట్రైనింగ్ అమెరికాలో అయితే ఎవరయినా వస్తారుగానీ ఇండియాలో అంటే మీ మొహాన్ని చూడడానికి కూడా ఎవరూ రారు,'' అన్నది శాంతి చిరాకుపడి.

"అయిదువేలడాలర్లు నాకు చదివించుకునీ, ప్రయాణానికీ, ఇక్కడ ఆర్నెల్లు గడపడానికీ అయ్యే ఖర్చుల్నీ భరిస్తూ- ఎవడొస్తాడు? అలా దాదాపు అయిదు లక్షలు తగలబోసి ఎవడయినా వస్తానన్నా నేను రానివ్వను. సాఫ్ట్‌వేర్‌కి అంత ఖర్చు పెడితే కొంతైనా వస్తుందన్న నమ్మకముంది. దీనికి అలాంటి గారంటీ ఏమీలేదు,'' అన్నాను.

"నీకు గారంటీ కావాలా? నా ఖర్మ. రిక్రూట్స్‌కి వెయ్యాల్సిన ఎరని నీకు చూపాల్సొస్తోంది. సరే, విను. వాళ్లు అమెరికానించీ వచ్చిన తరువాత రెండు మూడు గుళ్లల్లో ఉపన్యాసాలని అరేంజ్ చేస్తానిక్కడ. ఇంకా ఎక్కువ డబ్బులిచ్చినవాళ్లకి రవీంద్రభారతిలోనూ, చిక్కడపల్లిలో త్యాగరాయగానసభలోనూ మీటింగు

లని అరేంజ్ చేస్తాను. పరపతివున్న మనుషులొచ్చేలా చూస్తాను.''

"నీకు అంత పరపతి ఉన్నదా?'' అన్నాను ఆశ్చర్యపోతూ.

"అబ్బ, బావా! టీవీల్లో సీరియళ్లు రావడం మొదలయిన తరువాత ట్రైనింగ్ పొందినవాళ్లూ లేని వాళ్లూ కూడా నటీనటులమంటూ కోకొల్లలు తయారయ్యారు. కొందరు గెస్ట్ అప్పియరెన్సుల నిచ్చినవాళ్లని టీవీలో మొహం కనపడేలా చేస్తామని చెప్పి పట్టుకొస్తాం. వీళ్లని అప్పటికే టీవీల్లో చూసిన ప్రజలు ఇట్టే గుర్తుపట్టేస్తారు. మరీ కాకపోతే ఓ అయిదారు మందికి ఖద్దరు డ్రెస్సులని తొడిగించి, ఆడవాళ్లయితే పట్టు చీరెలని కట్టించి, ఇంకొంత మందికి సూట్లూ బూట్లని కట్టబెట్టి, అద్దె కార్లల్లో ఆడిటోరియం ముందు దింపి దానికి టీవీ కవరేజ్‌ని జోడిస్తే పరపతి దానంతట అదే పరిగెత్తుకుంటూ వస్తుంది. అయితే, టీవీ కవరేజ్‌కి కొంచెం ఖర్చవుతుంది.''



"అందరినీ అమెరికా స్వాముల క్రింద జమ కట్టేస్తే రెండు మూడు సెమెస్టర్లయేసరికి వాళ్లల్లోనే కాంపిటీషన్ మొదలై మనకి ప్రాబ్లం వస్తుందేమో!'' అన్నాను. ప్రతీ సమస్యనీ అన్ని కోణాలనించీ పరిశీలించాలనే దుగ్ధ నాది.

"పేరేగదా! వర్జీనియా స్వామి అనీ, కాలిఫోర్నియా స్వామి అనీ, న్యూయార్క్ స్వామి అనీ- పేర్లెన్నో పెట్టచ్చుగానీ నువ్వు రిక్రూటింగ్ మొదలుపెట్టరా!'' శాంతి తమ్ముడికి ఆజ్ఞని జారీ చేసింది.

మొత్తానికి మా ఆవిడ కోరిక తీరి నేను బిజినెస్ మెన్‌ని కాబోతున్నాను. 'డబ్బు సంపాదిస్తున్నానని అయినా నాకు కొంచెం రెస్పెక్ట్ ఇవ్వచ్చు గదే,' అంటే 'ఇండియాలో ప్రతీ మగవెధవా సంపాదిస్తున్నాడు,' అని ఇప్పటిదాకా నన్ను తీసిపారేసిన ఆవిడ దృష్టిలో గౌరవాన్ని సంపాదించుకోబోతున్నాను!

ఈ బిజినెస్‌కి పోటీ రావచ్చు. చైనాకి ఔట్ సోర్సింగులు జరిపించి చవగ్గా చెప్పించడానికి ఇంకెవరయినా ముందుకు రావచ్చు. 'ముప్పైరోజుల్లో సన్యాసి కావడం ఎలా?' అన్న పుస్తకాలు అచ్చులో రావచ్చు. ఇంట్లో కూర్చునే ఇంటర్నెట్ లోంచి డౌన్లోడ్ చేసుకుని చదువుకునేలా కర్రికులాలని తయారు చెయ్యవచ్చు.

ఎవరిదాకానో ఎందుకు, ఆ పుస్తకాలని నేనే రాయవచ్చు, ఆ ఇంటర్నెట్ కోర్సులని నేనే డెవలప్ చెయ్యవచ్చు! ఉదరనిమిత్తం వేసే వేషాల్లో 'స్వామీజీ' అనే వేషం కూడా ఒకటయినప్పుడు వాళ్లకి కావలసిన ఆహార్యాన్ని సరిగ్గా సమకూరేలా చెయ్యడానికి తోడ్పడడంలో తప్పేముంది?

కర్మభూమిలో డాక్టర్లకీ యాక్టర్లకీలాగే సన్యాసులకీ ఎప్పుడూ గిరాకీ ఉంటుంది. వాళ్లకి ఉద్యోగం ఊడడం అనే సమస్యే రాదు. పైగా, అమెరికాలో సైకియాట్రిస్టుల కన్నా ఇండియాలో స్వామీజీలకి ఎక్కువ ఉంటుంది గిరాకీ.

'స్వామీజీ' అనేది సమాజానికి కావలసిన ప్రొఫెషన్ అని ప్రజలు ఆమోదించినప్పుడు ఎంత మంది కావాలి అన్న ప్రశ్నకి లా ఆఫ్ డిమాండ్ అండ్ సప్లై కాలక్రమాన జవాబిస్తుంది.

ఏది ఏమైనా గానీ, స్వామీజీలని ప్రొఫెషనల్‌గా తయారుచెయ్యడానికి ఒక ప్రొఫెషన్‌ని క్రియేట్ చేసి, ఎంతోమందికి జీవనోపాధి కలిగించబోతున్నందుకు నాకు ఆనందంగా ఉన్నది. ❀

***మే నెలలో వారం రోజుల తేడాతో ఇద్దరు గొప్ప రచయితలు వెళ్లిపోయారు. ఒకరు- కలలను నిజమని భ్రమింపజేసి ఒక తరం యువతను ఉర్రూతలూగించినవారయితే, మరొకరు- నిజాన్ని నిజంగా, నిక్కచ్చిగా తన రచనల్లో పలికించినవారు. ఒకరు యద్దనపూడి సులోచనారాణి, మరొకరు పెద్దిభొట్ల సుబ్బరామయ్య. 1960 ప్రాంతాల్లో తెలుగు పాఠకుల సంఖ్యను అమాంతంగా పెంచేసి ఇంటింటి కలల రాణిగా వెలుగొంది, తన నవలా సామ్రాజ్యాన్ని తెలుగు సినిమాకు విస్తరింపజేసిన యద్దనపూడి సులోచనారాణి 21 మే 2018న అమెరికాలో క్యుపర్టినోలో వారి అమ్మాయి ఇంట మరణించారు. వాస్తవ జగత్తును , జీవన కఠిన వాస్తవాలను కళ్ల ముందు నిలబెట్టి దాదాపు రెండు వందల కథలు, నవలలతో తెలుగు జనజీవితాన్ని చిత్రించిన పెద్దిభొట్ల సుబ్బరామయ్య 18 మే 2018న విజయవాడలో మరణించారు. వారికి నివాళిగా వారి సాహిత్యాన్ని పరిచయం చేసే ఈ రెండు వ్యాసాలను తానాపత్రిక ప్రచురిస్తోంది.***







## పోల్కంపల్లి శాంతాదేవి

సులోచనారాణిగారితో పరిచయం ఆమె ఎర్రమంజిల్ కాలనీలో ఉంటున్నప్పుడు అయింది. విజయవాడలో 1971-72లో జరిగిన రచయిత్రుల సభల్లో పరిచయమైన గోవింద రాజు సీతాదేవిగారు, వేదుల శకుంతలగారూ అప్పుడు ఎర్రమంజిల్ కాలనీలో ఉండేవారు. ఆ ఇద్దరూ నన్ను సులోచనారాణి గారింటికి తీసికెళ్లి పరిచయం చేశారు. తన సీరియల్స్‌తో పాఠకలోకాన్ని ప్రభంజనంలా చుట్టేస్తున్న రోజులవి!

తరువాత ఆమె సోమాజిగూడకు వచ్చాక కూడా సీతాదేవిగారి కోసం వెళ్లినప్పుడల్లా ఆమె ప్రక్కింట్లోనే ఉండే సులోచనారాణిగారినికూడా కలిసివచ్చేవాళ్లం. తనో పెద్ద రచయిత్రినన్న గర్వం లేకుండా మాట్లాడేది. ఓసారి నేను లేఖిని సభలో పాడిన ప్రార్థనా గీతానికి ఆమె ముగ్ధురాలై సభ ముగిసి వేదిక దిగి వచ్చాక 'ఎంత బాగా పాడారు' అంటూ నన్ను కౌగిలించుకోవడం నేను మరువలేని ఒక మంచి జ్ఞాపకం.

ఇక ఆమె రచనల విషయానికొస్తే పాఠకులను విపరీతంగా పెంచిన రచయిత్రులలో ఆమె నెంబర్ ఒన్‌గా నిలుస్తారు. 1960-80 దశకాలు రచయిత్రులకు స్వర్ణయుగమంటారు సాహితీ విమర్శకులు. ముందుగా ఆ యుగానికి తెర తీసిందీ, తెలుగు పాఠకులను అసంఖ్యాకంగా పెంచి సాహిత్యానికి దగ్గర చేసిందీ సులోచనా రాణిగారని చెప్పక తప్పదు. ఆమె నవలలు పాఠకులను పెంచడమే కాదు- సీరియల్స్ ద్వారా పత్రికలకీ, పుస్తక ప్రచురణకర్తలకీ, సినిమా













నిర్మాతలకీ కనకవర్షం కురిపించాయన్నది నిజం! అంతకుముందు ఎవరూ తీసుకోనంత పారితోషికం తీసుకొన్నది కూడా ఆమెనే. పారితోషికం విషయంలో ఆమె ఖచ్చితంగా ఉండేదని విన్నాను.

వాస్తవాలకి దూరంగా ఆమె కలల లోకంలో పాఠకులను విహరింపచేస్తారన్న విమర్శ ఉంది. అబ్దుల్ కలాం అంతటివారే 'కలలు కనండి. ఆ కలలను సాకారం చేసుకోవడానికి శ్రమించండి' అని చెప్పేవారు. మంచి జీవితం కోసం, తనకిష్టమైన జీవితం కోసం కలలు కంటే తప్పేమిటి? ప్రతి మనిషి విజయం వెనుక ఆ మనిషిని నడిపించేది కలలే అని నేను నమ్ముతాను.

వయసులో ఉన్న, అడుగుపెట్టిన యువతీ యువకుల కలలకు రూపమిచ్చినట్టుగా ఉంటాయి సెక్రెటరీలో రాజశేఖర్, జయంతి పాత్రలు. రాజశేఖర్ లాంటి యువకుడిని ఏ అమ్మాయి కలలు కనదు? జయంతిలాంటి అమ్మాయిని ఏ అబ్బాయి ఇష్ట పడడు? ఆమె నవలల్లో ఏ నాయికను చూసినా ఆడపిల్లకు అణకువ ఒక్కటే చాలదు ఆత్మాభిమానం ఉండాలని కూడా చెబుతుంది. అమ్మ కొంగుచాటున ఉండే ఆడపిల్లల్ని బయటకితెచ్చి స్వతంత్ర వ్యక్తిత్వం తో తమకు కావలిసింది సాధించుకొనే దిశగా ఆమె స్త్రీ పాత్రలు ప్రేరణనిస్తాయని చెబితే అతిశయోక్తి కాదు. మధ్యతరగతి మనుషుల ఆలోచనలూ, సమస్యలూ, సంఘర్షణలూ ఆమె రచనల్లో కళ్లకు కట్టినట్టు ఉంటాయి.

నాకు మనుషులు కావాలని ఎప్పుడూ చెప్పే సులోచనారాణి మానవ సంబంధాలను చాలా సహజంగా, చక్కగా తమ రచనల్లో చూపారు. ఆమె శైలి అనితర సాధ్యం. ఏ నవల పట్టుకున్నా బాహ్య ప్రపంచంతో సంబంధాలు త్రెంపేసి అదొక మాయా లోకంలోకి లాక్కుపోయినట్టుగా నవల పూర్తి చేస్తేగాని మళ్లీ తలుపులు తెరుచుకోవు! అంతగా పాఠకులను బంధిస్తాయి ఆమె నవలలు.

సులోచనారాణి బంగారు స్పూన్‌తో పుట్టిందనే వారు. ఆమె వ్రాసిన ప్రతి అక్షరం బంగారమై పాఠక లోకంలో కీర్తి కిరీటం పెట్టడమే కాదు, మరణంలో కూడా ఆమె బంగారమేననిపించుకొన్నారు... నిద్రలోనే చివరి శ్వాస వదిలి! సునాయాస మరణం పొంది... (ఆమె అక్క గోవిందరాజు సీతాదేవిగారు కూడా నిద్రలోనే పోయారని సులోచనారాణిగారే నాతో అన్నారు).

సులోచనారాణిగారు ఇప్పుడు భౌతికంగా మన మధ్య లేకపోవచ్చు! ఆమె రచనల్లో ఆమె చిరంజీవిగా ఉంటుందనే నా నమ్మకం!

ఆమె ఒక ఇంటర్వ్యూలో 'నాకు సంతాప సభలూ, దండలూ వద్దు. నా కోసం ఏడవవద్దు. నవ్వుతూ సాగనంపండి నన్ను. నా పుస్తకాలు చదవడమే నాకు నివాళి' అని చెప్పారు. నిజమే...

ఆమె పుస్తకాలు చదివి ఆమెను మన మనస్సుల్లో నిలుపుకోవడమే మనం ఆమెకిచ్చే అద్భుతమైన నివాళి! ❋

మధురాంతకం నరేంద్ర

# వర్షించే మేఘం పెద్దిభొట్ల



పాఠక ప్రపంచంపై కరుణాత్మకమైన కథలెన్నో వెదజల్లిన పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారి కలం శాశ్వతంగా విశ్రమించింది.

పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారు వెన్నెముకలో వచ్చిన యిబ్బందితో నడవలేక గత ఆరేడేళ్లుగా ఇంటికే పరిమితమైపోయారు. రెండు మూడు ఆపరేషన్లు గూడా చేయించుకున్నారు. మూడు రోజుల పాటూ ఆస్పత్రిలో వెంటిలేటర్ల పైనే వున్నారు. విషాద మంటే యేమిటో బాగా తెలిసిన ఆయన యిలా తన నిర్గమనానికి మనల్నంతా ముందు నుంచే మానసికం గా సన్నద్ధం చేసినట్టే వున్నారు.

చిన్నప్పటి నుంచీ పెద్దిభొట్లగారి రచనల్ని చదువుతూనే వున్నా ఆయనను కలవడం మాత్రం 1996లోనే. 1996 జనవరి నెలలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అప్పాజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వాళ్లు మధురాంతకం రాజారాంగారికి ప్రతిభామూర్తి పురస్కారమిచ్చినప్పుడు జరిగిన సదస్సులో ఆయన్ను మొదటిసారిగా చూశాను.

పొడవుగా, పొడవుకు తగినంత పుష్టిగా, మెలి తిప్పిన మీసాలతో పెద్దిభొట్ల వారప్పుడు గొప్ప కథా యోధునిలాగే వున్నారు. గొప్ప కరుణరసాత్మకమైన కథల్ని రాసిన పెద్దిభొట్ల వారా సభలో మానాన్నగారి కథ 'కమ్మతెమ్మెర'ను గురించి పదినిముషాల పాటూ ప్రసంగించి నాకెంతో విస్మయాన్ని కలిగించేశారు. 'కమ్మ తెమ్మెర' అనే కథ వొక యువకుడి వివాహ సందర్భంలో జరిగిన వొక మరువరాని మధురానుభూతిని గురించిన కథ. అందులో విషాదం లేశమైనా లేదు. ప్రేక్షకుల్ని ఆశ్చర్యంలో ముంచెత్తడం కోసం ఆయనేమైనా అలాంటి పనిచేశాడేమోనని గూడా నేనప్పుడనుకున్నాను. అయితే ఆయనతో పరిచయం పెరిగాక, క్రమంగా ఆయనకు నిజంగానే ఆ కథంటే ప్రాణమనీ, అది పూర్తిగా ఆయనకు నోటికొచ్చుననీ తెలిసింది. ఆ తరువాత మానవజీవన మాధుర్యాన్ని గుర్తించినవాళ్లకే దానిలోని విషాదమూ కనబడుతుం దని అర్థమయ్యింది.

పెద్దిభొట్లగారు బెజవాడలో విశ్వనాథ సత్య నారాయణగారి ఇంట్లోనే వుంటూ డిగ్రీ చదువుకొని, విశ్వనాథవారి మాట ప్రకారం బెజవాడ లయోలా కాలేజీలో అధ్యాపకుడిగా వుద్యోగంలో చేరారు. ఈ విషయాన్ని ఆయన పరవశంగా, అదోరకమైన చిత్రమైన వుద్వేగంతో చెబుతుండేవారు.

తాను తొలిరోజుల్లో రాసిన కథల్ని చూసి విశ్వ నాథవారు, 'నువ్వు గద్యం రాయడమే బావుంది,' అని ప్రోత్సహించారట! విశ్వనాథవారి సంప్రదాయ పాదు ల్లోంచీ ప్రారంభమై, అభ్యుదయ రచయితల సంఘం ముఖ్య సభ్యుడిగా యెదగడం, చివరివరకూ విశ్వనాథ పైన అదే భక్తి కలిగి వుండడం, తన రచనల్లో మాత్రం వామపక్ష ధోరణినే యిెంకించుకోవడం ఆయనలో వుండే వైచిత్రి.

వ్యక్తిగతమైన ఆస్తిని పట్టించుకోని నిజమైన మార్క్సిస్టు పెద్దిభొట్లగారు. బెజవాడలో చాలా అద్దె యిండ్లు మారి వూరినంతా తనదిగానే భావించినవాడా యన. ఆ వూరిని 'విజయవాడ' అని పిలవడమంటే ఆయనకు కోపం. అది దుష్టసమాసమని నిరసించే వారు. పది సంవత్సరాల క్రితం విజయవాడ శివార్లలో తాడేపల్లి దగ్గరో చిన్న యింట్లో నివాసమున్నప్పుడు

మిత్రుడు డాక్టరు వి. చంద్రశేఖరరావుతో కలిసి ఆయనను కలవడం బాగా గుర్తుంది. అప్పుడాయన మరణానంతరం తన శరీరాన్ని యేదైనా ఆస్పత్రికివ్వాలని పట్టుదలతో తిరుగుతున్నారు. తన కుమార్తె, బంధువులూ వారించినా వినడం లేదు. తన శరీరాన్ని తీసుకుంటామని ఆస్పత్రి నిర్వాహకులు రిజిష్టరు వుత్తరం యిచ్చేవరకూ అదొక తపస్సులాగా తిరిగాడాయన. అందుకు అడ్డుపడే ప్రభుత్వ విధానాలనూ, ఆస్పత్రి నియమాలనూ ఆయన తీవ్రంగా విమర్శించేవారు.

2013లో తనకు అప్పాజోస్యుల విష్ణుభొట్ల కందాళం ఫౌండేషన్ వాళ్ల ప్రతిభామూర్తి పురస్కారమూ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చాక ఆయన తన పేరుతో 'పెద్దిభొట్ల సాహిత్య పురస్కారం'ను స్థాపించారు. అప్పటికీ, చివరి వరకూ ఆయనకున్నది కేవలం పెన్షను మాత్రమే! డిసెంబరు 15న ఆయన పుట్టిన రోజున పురస్కార సభ జరిగేది.

నాటక సాహిత్యంలో భవభూతి యెంతటివాడో, కథా సాహిత్యంలో పెద్దిభొట్ల అంతటివాడు. క్రింది మధ్యతరగతి, అధోజగత్తుల్లోని దీనులు, హీనులు, బాధితులు, ఆయన పాత్రలు. సమాజపు చీకటి కోణాల్లో నీడల్లా నీరసపడే వ్యక్తులపైన్నే ఆయన దృష్టి ప్రసరిస్తూ వుండేది. కృష్ణానదిలో వొక్కసారిగా అన్ని నీళ్లు చూసి వున్మత్తుడైపోయే పల్నాటి యువకుడూ, మురికి మేడలో యిరుకు గదిలో కావాల్సినంత గాలిని కూడా పొందలేని అభాగ్యుడూ, రైలుపెట్టెల్లో చెత్తలు చిమ్మి పొట్ట పోసుకునే అనాథలూ, దహనసంస్కారాలు చేసి పొట్ట పోసుకునే బీద బ్రాహ్మణులూ- ఇలా ఆయన కథానికా ప్రపంచం నిండా పీడితులూ తాడితులూ వుండేవారు.

లేత చివురాకులా పెద్దిభొట్లగారి మనస్సెప్పుడూ ప్రతి చిన్నగాలికీ పెద్దగా వూగిపోతూ వుండేది. బెజవాడలో ఇటీవలి కాలంలో వస్తున్న మార్పులూ, పెరుగుతున్న అద్దెలూ, నిత్యజీవితావసరాల కోసం జరుగుతున్న పోరాటం... ఇవన్నీ ఆయనను వేధిస్తూ వుండేవి. ఆయనవి తిరిగే కాలూ, రాసే చేయీ. అవి రెండూ మొరాయించడంతో ఆయన ఆవేదన పడేవాడు. రాయాలనుకుని రాయలేకపోతున్న కథల్ని తలుచుకునేవాడు. గత అయిదారేళ్లుగా వారం పదిరోజులకోసారి ఆయన దగ్గరినుంచీ ఫోనొచ్చేది. "హలో! యెలా వున్నారు? నేనూ బాగానే వున్నాన్లెండి! ఈ కాలు కదలనివ్వడం లేదు. ఏమీ రాయలేను," అంటూ మొదలుపెట్టి సమాజపు గొడవలన్నీ యేకరువు బెట్టి, అవన్నీ స్వంత బాధలే అయినట్టుగా విలవిలలాడిపోయేవాడు.

పెద్దిభొట్లగారి ప్రసిద్ధ కథ 'ఇంగువ'లో కథకుడి మిత్రుడొకరు చాలా సంవత్సరాలుగా ఇంగువ అంటే యేమిటి? అది వేరా? జిగురా? రసాయనిక పదార్థమా? అని తెలుసుకోవాలనుకుంటాడు. మరణశయ్యపైన వున్నప్పుడు కూడా కథకుడ్ని ఆ ప్రశ్నే అడుగుతాడు. అప్పుడా కథకుడు అదే పనిగా వెళ్లి 'ఇంగువ' అంటే యేమిటో తెలుసుకుని వస్తాడు.

అయితే అప్పటికే ఆ మిత్రుడు చనిపోయి వుంటాడు. పెద్దిభొట్లగారు గూడా యింకా తాను చెప్పవలసిన విషయాల్ని చాలా చెప్పకుండా వెళ్లిపోయిన కథకుడి గానే కనిపిస్తున్నారిప్పుడు.











పుస్తక సమీక్ష




డా॥ భార్గవి

తానా బహుమతి నవల

# ఒంటరి

## ప్రకృతిలోకి ఒంటరి ప్రయాణం

సమస్త ప్రాణికోటితో నిండిన, అనేక రకాలయిన జంతువులున్న ఈ చరాచర ప్రపంచంలో నా మనిషి కూడా ఒక రకమయిన జంతువే. భాషనేర్చిన జంతువు మనిషి అంటారు కొందరు. ఇక్కడ కూడా నాదొక పేచీ - జంతువులకు కూడా వాటిభాష వాటికుందేమో మనకేం తెలుసు?

ఆదికాలంలో ప్రకృతికి దగ్గరగా దానిలో ఒక భాగమై, అందులోని ప్రాణికోటితో సావాసం చేస్తూ, ఒక సమతౌల్యం సాధించి జీవనం సాగించేవాడు మనిషి, జంతువులతోపాటు మందలు మందలుగా జీవించడానికి అలవాటుపడిన అతను నెమ్మదిగా నాగరికతను అలవరచుకుని, నగరాలు నిర్మించుకుని ప్రకృతికి దూరమయ్యాడు. శారీరక శ్రమచేసి ఆహారం సంపాదించడం కంటే, శరీరాన్నేక్కువ కష్టపెట్టకుండా సులువుగా ఆహారాన్ని సంపాదించడమే కాక, ప్రకృతి భీభత్సాలకు తట్టుకుని, భద్రతగా జీవించడానికి అనేక ఉపాయాలు నేర్చాడు.

ఈ పరిణామ క్రమంలో తనను తను కోల్పోతున్నాడు. సహజాతంగా తనకు సంక్రమించిన ఇన్‌స్టింక్ట్‌ని కోల్పోవడంతోబాటు, ప్రకృతి ప్రసాదించే అలౌకికానందాన్ని జారవిడుచుకుంటున్నాడు. శారీరకంగా, మానసికంగా బలహీనుడయ్యి వింత, వింత వ్యాధుల బారిన పడుతున్నాడు.

ఇలాంటి భావజాలంతో, ఈ విషయాలన్నీ ఈతరం వారికి చెబుతూ - ప్రకృతిని కాపాడుకుంటే మనను మనం కాపాడుకున్నట్టే అని చెప్పడం ఈ రచన ఉద్దేశం అనిపించింది.

నాకు ఈ నవల చదివేటపుడు బిభూతిభూషణ్ బెనర్జీ 'వనవాసి' గుర్తొచ్చి భలే సంతోషమేసింది. ప్రకృతి వర్ణనలూ, కథ చెప్పే పద్ధతీ మనను అలాగ్గా చేయి పట్టుకుని లాక్కెళ్లి ఆ పచ్చటి పొలాల్లో, పక్షుల కూతల మధ్యా, మిట్టపల్లాలలో విహరింప జేస్తాయి.

రోగాలతో సతమతమవుతున్న ఆయనకు అరికల బువ్వతోనూ, పచ్చని చెట్ల సావాసంతోనూ, మట్టి స్పర్శతోనూ, ఆయాకాలాల్లో దొరికే పళ్లతోనూ జబ్బు కుదురుకుంటుందని ఇద్దరు సాధువులు చెబుతారు.

ఆవిధంగా 'అరికల' అన్వేషణలో ఎంతో ప్రయాసపడితే కనపడినవాడే రెండవ వ్యక్తి నరసయ్య. అతను మట్టిలో మట్టిగా, పుట్టలో పుట్టగా, పక్షిలో పక్షిగా, పురుగులో పురుగుగా జీవిస్తున్న ఒక రైతు.

అసలు కథంతా అతనిదే. అతనికి భార్య, మంచంలో పడిన తల్లీ, భర్త వదిలేసిన కూతురూ, దూరంగా ఊరిలో బతికే కొడుకూ వున్నారు.

అడుగడుగునా అతని జీవనవిధానం చూసి డాక్టర్ ఆశ్చర్యపోతుంటాడు. అతను ఊరికి దూరంగా ఒక చిన్న అడవిలాంటి ప్రదేశంలో తనకున్న కొద్దిపాటి భూమినీ సాగు చేసుకుంటూ జీవిస్తూ వుంటాడు.

అరికె ధాన్యం అంతర్ధానమయ్యే అపాయకర మైన పరిస్థితి వచ్చిందని డాక్టర్ ద్వారా తెలుసుకున్న నర్సయ్య, కేవలం డాక్టర్ జబ్బు గురించే కాక తను మూడేళ్ల కిందట దాచిన రెండు శేర్ల అరికె విత్తనాలు నాటి, పంట పండించి దాని వంశాన్ని నిలపాలను కుంటాడు.

ఈ ప్రయత్నంలో అతను యెదుర్కొన్న కష్ట నష్టాలూ, అయినా మొక్కవోని ధైర్యమూ, కోల్పోని ఆశా ఒక యెత్తయితే... అతని జీవన విధానమూ, ఆలోచనలూ, ధర్మం తప్పని ప్రవర్తనా అతన్నొక ప్రత్యేక వ్యక్తిగా నిలబెడతాయి.

ఖాళీ సమయాలలో రంగనాథ రామాయణాన్ని చదువుతూ, కవి చౌడప్ప పద్యాలను ఉదహరిస్తూ అతను చెప్పే మాటలు డాక్టర్‌లో ఆలోచనలను రేకెత్తిస్తాయి.

ఒక సందర్భంలో మనిషికి వచ్చే రోగాలకూ, కష్టాలకూ కారణం అతనిలోని దుర్మార్గమైన ఆలోచనలూ, చేసిన అన్యాయాలని చెబుతూ ప్రతి మనిషీ తన జీవితాన్ని సింహావలోకనం చేసుకుంటే తన సమస్యలకి మూలకారణం తెలుస్తుంది అంటాడు



అతనూ, అతని ఇంటిలోని వారందరూ కూడా ఆ విధంగా వారివారి గత జీవితాన్ని నెమరు వేసుకుని వారివారి ప్రవర్తనలోని లోపాలను చెప్పుకోవడం ఒకింత ఆశ్చర్యాన్ని కలగజేస్తుంది.

ఆ విధంగా ఆంతరంగికమైన విషయాలు పరస్పరం చెప్పుకోవడం వలన డాక్టరూ, భర్తలేని నర్సయ్య కూతురూ మానసికంగా దగ్గరతనం ఫీలవు తారు. ఆ తర్వాత కథ ఎలాంటి మలుపులు తీసు కుందీ అవాంతరాలు తట్టుకుని అరికలు పండాయా?, ఆవి తీసుకుని వెళ్లిపోవాలనుకున్న డాక్టర్ వెళ్లి పోయాడా? అక్కడే వుండిపోయాడా? వాళ్లిద్దరి అను బంధం ఎలాంటి రూపు తీసుకుందీ? అక్కడి పర్యా వరణాన్ని రక్షించడానికి డాక్టర్ ఏ విధమైన చర్యలు తీసుకున్నాడు? ఇవన్నీ నవల చదివి తెలుసుకుంటే బాగుంటుంది. ఒక రకంగా ఈ నవలలో రచయిత స్పృశించని అంశం లేదు దాదాపు. మానవ స్వభా వమూ, పరిసరాలవల్లా, పరిస్థితుల ప్రభావం వల్లా దగ్గరయిన మనుషుల మధ్య ఏర్పడే అనుబంధాన్ని సున్నితంగా యెత్తి చూపారు.

చక్కగా చదివించే శైలీ, సరిపోయిన వాక్యాలూ, కొన్ని చిన్న, చిన్న వాక్యాలు వివరించాలంటే కొన్ని పేరాలు రాయాల్సొస్తుందేమో అనిపించింది. ఉదాహరణకి ప్రతి పనికీ నేను డబ్బిస్తాను, నా కోసం ఈ పంట పండించండి. మీరు నష్టపోవద్దు, నా దగ్గర చాలా డబ్బుంది,'' అన్న డాక్టర్ మాటలకి సమాధానమిస్తూ నర్సయ్య, "డబ్బుతో డబ్బు పండుతుంది కానీ పంటలు పండవులే సారూ,'' అంటాడు. ఎంతో అర్థముందీ వాక్యంలో. ఎంత డబ్బున్నా ప్రకృతి సహకరించందే పంట పండించడం అసాధ్యమనే విషయం రైతైన ప్రతివాడికీ తెలుసు. ఇంకోచోట ఒంటరితనం గురించి మాట్లాడుతూ, "ప్రతి మనిషీ ఒంటరే ఈ సృష్టిలో, చివరికి భార్యా భర్తా కలిసి సుఖాన్ని పంచుకున్నా యెవరి సుఖానుభూతి వారిదే,'' అంటాడు.

ఒక్క మాటలో చెప్పాలంటే పచ్చటి ప్రకృతికి దగ్గరగా జీవించమనీ, దూరం చేసుకోవద్దనీ చెప్పడమే రచయిత ధ్యేయం అనిపించింది.

అంతా బాగుంది కానీ నవల చివరలో రచయిత కథలోంచి బయటకు వచ్చి పాఠకులతో "ఈ రోజు నుండీ మీరేం చేయబోతున్నారు, ఏ విధంగా మీ జీవితాన్ని మార్చుకోబోతున్నారు? అని అడగడంతో స్వర్గంలో విహరిస్తున్న వారిని ఒక్కసారిగా ఢామ్మని భూమ్మీదకు తోసేసినట్టయింది.

అన్నట్టు పుస్తకానికి ముందుమాట రాసిన తల్లావఝల పతంజలిశాస్త్రిగారు కూడా ఇదే విషయం ప్రస్తావించారు. ఆయన రాసిన ముందుమాట ఈ పుస్తకానికి తలమానికం

ప్రకృతి ప్రేమికులూ, చక్కటి ఆలోచనాత్మకమయిన నవల చదవాలనుకునే వాళ్లూ తప్పకుండా చదవాల్సిన పుస్తకం.

ఈ పుస్తకానికి బహుమతినిచ్చి ప్రోత్సహించిన తానావారు అభినందనీయులు, రచయితకీ అభినందనలు.




# మోటర్ బైక్ పై
# యూరోలాగ్

శ్రీ బసాబత్తిన



**జూన్ 7, 2017, బుధవారం ఉదయం,**
**ఉసాక్, టర్కీ**

మా తదుపరి గమ్యం ఎఫిసిస్.

ఇసాక్ నుండి ముందు ఇజ్మీర్ వెళ్లాలి. అక్కడ నుండి ఇఫిసిస్‌కి వెళ్లాలన్నది మా ప్లాను.

ఇసాక్ నుండి ఇజ్మీర్‌కి దాదాపు 200 వందల మైళ్లు. అక్కడనుండి ఎఫిసిస్‌కి మరో ఎనభై మైళ్లు.

మా ప్రయాణంలో ప్రతిరోజు ఒక కొత్త ప్రదేశంలో బస. ఉదయాన్నే మూటా, ముల్లె సర్దుకుని మళ్లీ రొడ్డెక్కడం, సాయంత్రం వరకూ ప్రయాణించడం అలవాటైపోయింది మాకు.

బయల్దేరేముందు హోటల్ లాబీలో అల్పాహారం తిన్నాం. టర్కీలో ఎక్కడకెళ్లినా పళ్లూ, తేనే విరివిగా ఉంటాయి. ఈ హోటల్లో కూడా రకరకాల పండ్లతో పాటూ తాజా తేనె పెట్టారు. ఐస్‌క్రీం కోనులో తేనె పోసుకుని తినడం మాకందరికీ బాగా నచ్చింది.

అల్పాహారం చేస్తూ ఈరోజు వేము చూడబోయే ప్రదేశం గురించీ, అక్కడకి వెళ్లే దారి మ్యాపులో చూసుకుంటూ చర్చించుకున్నాం.

బైకులో పెట్రోలు, టైరు నిండా గాలి సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకున్నాం.

హోటలు నుండి బయలుదేరి పక్కనే ఉన్న పెట్రోల్ బంకు చేరుకున్నాము. ప్రతిరోజు మా ప్రయాణం పెట్రోల్ బంకు దగ్గరే మొదలవుతుంది. టాంకు నిండుగా పెట్రోల్ పట్టిస్తే బైకుని బట్టి కొన్ని గంటలు ఆపకుండా వెళ్లచ్చు. స్పోర్ట్స్ బైకులో దూర ప్రయాణం చెయ్యడం కష్టం, అందుకే దాని టాంకు చిన్నదిగా ఉంటుంది. మహా అయితే ఒక 120 మైళు వెళ్లగలం. టూరింగ్ బైకులు దూరప్రయాణం కోసమే వాడుతారు. వీటిపై 300 మైళ్ల వరకు ప్రయాణించగల పెట్రోల్ ఉంటుంది. కొన్ని ప్రదేశాలలో పెట్రోల్ బంకులు అరుదుగా ఉంటాయి. అటువంటి చోట ప్రయాణించాలంటే బైకులో ఒకటి, రెండు గాలన్ల డబ్బాలు తగిలించుకుని వెళ్లాల్సి ఉంటుంది. ప్రపంచ యాత్ర చేసేవారంతా ఇటువంటి సదుపాయాలని సమకూర్చుకోవలసి ఉంటుంది. లేదంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

పెట్రోల్ బంకు ఓనరు మమ్మల్ని చూసి- ఎక్కడ నుండి వస్తున్నారు? ఎక్కడకి పోతున్నారు? అని ప్రశ్నల వర్షం కురిపించాడు. అతనికి మా టర్కీ యాత్ర గురించి చెప్పాము. అక్కడి విశేషాలు చెప్పాడు. అతని దగ్గర శలవు తీసుకొని ఇజ్మీర్ వైపుగా సాగిపోయాం.

ఈరోజు ఎండ చాలా ఎక్కువగా ఉంది. హైవే మీద కొంత దూరం, సిటీలో కొంత దూరం ప్రయాణం సాగింది.

టర్కీలో మాకు చాలా చోట్ల సోలార్ పానెళ్లు కనిపించాయి. ఇజ్మీర్ దారి పొడుగునా ఇళ్ల మీద నీళ్ల టాంకులు, వాటిపైన సోలార్ పానెళ్లు ఉన్నాయి.

ట్రాఫిక్‌ని కూడా అందరూ చక్కగా పాటించడం చూస్తే ఆశ్చర్యం కలిగింది.

ఇజ్మీర్ చేరేసరికి మధ్యాహ్నం అయ్యింది.

**బుధవారం మధ్యాహ్నం**

మధ్యాహ్నం సమయానికి ఇజ్మీర్ దాటి ఎఫిసస్ చేరుకున్నాము. ఎఫిసస్ యాత్రికులకి బాగా ప్రసిద్ధి. ఊరి నిండా భోజన హోటళ్లు, వాటి నిండా ప్రజలతో సందడిగా ఉంది. మాకూ బాగా ఆకలి వేయడంతో అక్కడే ఆగిపోయాము. అక్కడే ఉన్న అగోర రెస్టారెంటు నుండి కబాబ్స్ ఘుమఘుమలు మా ఆకలిని రెట్టించాయి. టర్కీ వచ్చినప్పటి నుండీ మంచి కబాబ్స్ కోసం అందరం ఎదురుచూస్తూ ఉన్నాం. మా కోరిక ఈరోజు నెరవేరింది. నేను డెట్రాయిట్‌లో పని చేస్తున్నపుడు డీర్ బోన్‌లో అరబ్బులు ఎక్కువగా ఉండే వారు. అక్కడ ఒక వీధి నిండా అరబ్బుల రెస్టారెంట్లు బాగా ఉండేవి. షీష్ కబాబ్, షీష్ కాఫ్తా, హమాస్, బాబా గనూష్, పీటా బ్రెడ్, దాల్ సూప్, చికెన్ షోరమా లాంటి వంటకాలకి బాగా అలవాటు పడ్డాను. వీరి వంటలు రుచికరంగానే కాక అరోగ్యకరంగా కూడా ఉంటాయి.

రాం, ఫరూఖ్ కూడా మంచి భోజన ప్రియులు. అరబ్బుల వంటకాలలో ఒకటి డోనర్. కోడి మాంసాన్ని రోజంతా ఒక కమ్మికి చుట్టి కాలుస్తూ ఉంటారు. ఆ కమ్మి తిరుగుతూ ఉంటుంది. కోడి మాంసంలో ఉన్న క్రొవ్వంతా కరిగిపోతూ ఉంటుంది. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. అగోరలో డోనర్ కొంచెం, కబాబ్‌లు, అపుడే తాజాగా చేసిన గొర్రె మాంసం పొట్ట నిండా తిన్నాము. ఎఫిసస్ చూడాలంటే బాగా నడవాలి. ఇంత వేడిలో మోటార్ సైకిల్ గేరు వేసుకుని నడిస్తే చాలా అసౌకర్యంగా ఉంటుంది. హోటలు యజమానిని బతిమాలితే మా మోటార్ సైకిళ్ల పార్కింగ్‌లో ఉంచుకోమన్నాడు. మా జాకెట్లు, బూట్లు కూడా అక్కడే విప్పేసి తేలిక బట్టలు వేసు కున్నాము.

భోజనం చేస్తూ ఉండగా వాట్సాప్ చూస్తే బెంగుళూరులో ఉన్న చెల్లెలు ఆన్‌లైన్‌లో ఉంది. టర్కీ కాలమానం భారతదేశం కంటే ఒక రెండున్నర గంట వెనక ఉంటుంది. కాసేపు చెల్లెలితో వాట్సాప్‌లో వీడియో కాలింగ్ చేసి టర్కీ చూపించాను. అప్పటి నుండి ప్రతి రోజు అదే సమయానికి వీడియో కాలింగ్ చెయ్యడం అలవాటయ్యింది.

ఈ లోపల ఒక చిన్న విచిత్రం జరిగింది. రాం దగ్గరికి ఒకతను వచ్చి తన దగ్గర పాత నాణేలు ఉన్నాయని వాటిని మంచి ధర ఇస్తే అమ్ముతానని



చెప్పాడు. ఆ నాణేలు నిజమో, కాదో మనకేం తెలుస్తుంది? అని ఫరూఖ్ అన్నాడు. పాత నాణేలు తక్కువ ధరకు వస్తున్నాయని రాం కూడా బేరం ఆడడం మొదలుపెట్టాడు. మేము బయటకు వెళ్లి వచ్చి కొందామని అప్పటికి తప్పించుకున్నాము.

ముగ్గురం వూబర్ క్యాబ్ పిలిచి ఎక్కాము. డ్రైవరు మా అవతారాలు చూసి అతను కూడా బైకరు అని చెప్పుకొచ్చాడు. ఈబేలో బైకు సామాన్లు కొని వాటిని బిగించి ఎక్కువ ధరకు అమ్ముతూ వ్యాపారం చెయ్యడం తనకి సరదా అని చెప్పాడు. కాసేపు అతను అమ్మిన బైకుల గురించి చెప్పాడు.

“మీ దేశంలో ఎంతోమంది తెలివైనవాళ్లు ఉన్నారు. ప్రపంచంలో ఇపుడు వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో చైనా తర్వాత మీ దేశం పేరు బాగా వినిపిస్తుంది. కానీ మీ దేశంలో ఇంకా చాలా మంది పేదవాళ్లు, బిచ్చగాళ్లు, చదువులేని వాళ్లు ఉన్నారు? మా దేశంలో మీకు ఎక్కడా బిచ్చగాళ్లు కనపడరు, తెలుసా?'' అన్నాడు.

అతను చెప్పినట్లు మాకు బిచ్చగాళ్లు ఎక్కడా కనపడలేదు. ఇస్తాన్‌బుల్‌లో మాత్రం ఒక ఆవిడ అడుక్కుంటూ కనిపించింది.

ఎఫిసస్ మ్యూజియం దగ్గర మమ్మల్ని దింపాడు. మ్యూజియం చూడాలంటే ఒక రెండు మైళ్లకు పైగా నడవాలి.

“మీరు చూసుకుంటూ రండి, నేను మిమ్మల్ని రెండో వైపు పికప్ చేసుకుంటాను'' అని చెప్పాడు. మేము టిక్కెట్లు కొనుక్కొని ఎఫిసస్ వైపుగా నడిచాము.

ఇక్కడ ఎఫిసస్ గురించి కొన్ని విషయాలు చెప్పాలి.

క్రీస్తు పూర్వం పదవ శతాబ్దంలో గ్రీకులు ఈ నగరాన్ని నిర్మించారు. క్రీస్తు పూర్వం 129లో రోమన్ల అధికారంలో ఈ నగరం బాగా పేరు పొందింది. ఇందులో సెల్సస్ లైబ్రరీ, రంగస్థలం చాలా అద్భుతంగా ఉంటాయి. రోమన్ సెనేటర్ టైబీరిస్ జూలీస్ సెల్సస్ పోలెమేనస్ జ్ఞాపకార్థం ఈ లైబ్రరీ నిర్మించారు. ప్రపంచంలోని అతి పెద్ద లైబ్రరీలలో ఇది మూడవది. సెల్సస్ మరణించిన తర్వాత అతన్ని ఈ





లైబ్రరీ కింద పూడ్చిపెట్టారు. రంగస్థలంలో ఇంచు మించు ఇరవై అయిదు వేల మంది కూర్చోవచ్చు.

క్రీ.పూ. **263**లో గాథులు రోమన్లని ఓడించి ఈ నగరాన్ని నాశనం చేసారు. **614**లో వచ్చిన భూకంపంలో కూడా ఈ నగరం బాగా దెబ్బతింది. ఇంచుమించు ఒక వెయ్యి ఎకరాలలో ఈ శిధిలలన్నీ మనం చూడచ్చు. పెద్ద, పెద్ద భవనాలన్నీ కూలిపోయి గోడలు మాత్రమే ఉంటాయి. సెల్సస్ లైబ్రరీ గోడలు ఇప్పటికీ ఎంతో ఎత్తుగా ఉండి ఆకాశాన్ని తాకు తున్నట్లుగా ఉంటాయి. రోమన్లు నిర్మించుకున్న విశాలమైన నివాస గృహాలు, స్నానపు గదులు లాంటివి ఇప్పటికీ మనల్ని అబ్బురపరుస్తాయి. ఐజనోయిలో కూడా మేము అతి పెద్ద స్నానపు గదులను చూశాము. పైకి మాత్రం ఒక మందిరంలాగా ఉంటుంది. కిందకి మెట్లు ఉండి విశాలమైన గదిలో అన్ని వైపులా నీళ్ల కుళాయిలు ఉంటాయి. అక్కడ రాణులందరూ కలిసి స్నానాలు చేసేవారని అక్కడి చరిత్ర చెపుతుంది. ఎఫిసస్‌లో అంత విశాలమైన స్నానపు గదులు లేవు కానీ, చిన్నచిన్న గదులు మాత్రం చాలా కనిపించాయి.

టర్కీ యాత్రకి వచ్చిన వారందరూ ఎఫిసెస్ దర్శించకుండా ఉండరు. దగ్గరలోనే ఉన్న విమానా శ్రయం, కొద్ది దూరంలోనే ఉన్న సముద్రం యాత్రికు లని బాగా ఆకర్షిస్తాయి. యాత్రికులతో ఈ మ్యూజియం కూడా సందడిగా ఉంటుంది. ఈ శిధిలాలన్నీ చూస్తూ ఉంటే నాకు విజయనగర రాజులు నిర్మించిన హంపి గుర్తుకు వచ్చింది.

ఎఫిసస్‌లోనే మాకు తొలిసారిగా విదేశీయులు బాగా కనపడ్డారు. చైనీయులు, గ్రీకులు బాగా ఉన్నారు. నేను డెట్రాయిట్‌లో ఉన్నపుడు తైవానీయుడి దగ్గర సుజుకి పద్ధతిలో వయొలిన్ నేర్చుకునేవాడిని. అతని





దగ్గర కొంచెం చైనీస్ భాష నేర్చుకున్నాను. చైనాలో ఎక్కువగా కాంటనీస్, మాండరిన్ అని రెండు భాషలు ఉంటాయి. అందులో నాకు 'నీ హావ్' అని పలకరించడం, మరియూ 'షెషే' అని థాంక్స్ చెప్పడం లాంటివి కొన్ని తెలుసు. నాకు కనిపించిన చైనీయులు అందరికీ నీ హావ్ అంటూ పలకరించాను. చాలా మంది తమ భాషలో పలకరించినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. సెల్సస్ లైబ్రరీ ముందు చాలామంది చైనీయులని చూసి వాళ్లలో ఒకతనికి నీ హావ్ అని చెప్పాను. అతను కోపంగా చూస్తూ మేము కొరియన్లం అనేసి ముందుకు వెళ్లిపోయాడు.

ముందుగా చెప్పినట్టు కొలీసియం చాలా అద్భుతంగా ఉంది. శిధిలమై ఉన్నాకానీ విశాలమైన ఆ కట్టడం చాలా బాగుంది. మధ్యలో ఖాళీస్థలం, కింద నుండి పైవరకు వృత్తాకారంలో రాతి బెంచీలు. అక్కడ నుండి కొద్ది దూరంలో సెల్సస్ గ్రంధాలయం. ఆకాశాన్ని తాకేలా ఉన్న స్తంభాలు, పైన కప్పు లేని మొండి భవనం మాత్రమే మిగిలాయి. కొన్ని గంటల సేపు ఆ శిధిలాలను చూస్తూ, గత వైభవాన్ని ఊహిస్తూ మ్యూజియం చూడడం పూర్తి చేశాము. వూబర్ డ్రైవరు అప్పటికే మాకోసం అక్కడ ఎదురుచూస్తూ కనపడ్డాడు. మమ్మల్ని మళ్లీ అగోర రెస్టారెంట్ వద్ద దింపేసి వెళ్లిపోయాడు.

## బుధవారం సాయంత్రం

పురాతన నాణేలు అమ్మే వ్యక్తి మాకోసం అక్కడే నిలబడి వేచి చూస్తున్నాడు. రెస్టారెంటులో పనిచేసే వ్యక్తులు అతని వద్ద నాణేలు కొనవద్దని మాకు సైగ చేశారు. రామ్ తనకు నాణేలు వద్దని చెప్పేసరికి, 'మీ కోసం చాలాసేపు చూసానని, నాకు ఎంతో కొంత డబ్బు ఇవ్వండి,' అని అడిగాడు. రెస్టారెంట్ వాళ్లు అతనికి సర్ది చెప్పి పంపేశారు.

అన్ని గంటలు మా మోటార్ సైకిళ్లు, బట్టలని జాగ్రత్తగా చూసుకున్నందుకు వారికి ధన్యవాదాలు చెప్పి మేము అక్కడ నుడి కదిలాము. ఎఫిసస్ నుండి ఇక మాకు ఇస్తాంబుల్‌కి తిరుగు ప్రయాణం. ఇక్కడ నుండి ఇస్తాంబుల్ చేరుకోవాలంటే అయిదు వందల నలభై కిలోమీటర్లు ప్రయాణించాలి. రేపు మధ్యాహ్నానికి మేము ఇస్తాంబుల్ చేరుకోవాలి. ఈరోజు రాత్రి ఎంతవరకు వీలు ఉంటుందో అంతవరకు ప్రయాణిద్దాం అనుకున్నాం. ఎఫిసిస్ నుండి మూడు వందల కిలోమీటర్లు ప్రయాణించి ముస్తఫాకేమల్పాసా ఊరు చేరుకున్నాము. రోజంతా ప్రయాణం చేసే మేమో ఒళ్లంతా హూనం అయ్యింది. అక్కడ ఒక హోటలులో దిగి భోజనం చేసి పడుకున్నాము. ❋



# Fairy Tales

**Bhavana Bhattiprolu**

*I've stopped believing in fairytales*
*In unicorns*
*And Knights in Shining Armors*
*In fairy godmothers*
*And crazy step sisters*
*I've stopped believing in possibilities*
*Of Happily Ever Afters*

*I can no longer look at the sky*
*And see castles in the clouds*
*I can no longer look at the ocean*
*And dream of swimming to Atlantis*
*I can no longer look at the rainbow*
*And see seven distinct colors*
*I can only see*
*Black and white.*

*My sight has become so filtered*
*That I only see what I want to*
*Never what I should*
*I look around me*
*And I see the unsharpened pencil*
*The dust coming in from open windows*
*And all my doors*
*That should be closed.*

*I take a deep breath*
*And wonder*
*How did my vision become so blurred*
*Why is everything that I see so smudged*
*Where is the girl with big eyes*
*And coffee cups full of dreams*
*The one who stood up for the right things*
*Instead of sitting down when things were wrong*
*I wonder when she disappeared*
*Was it the day she pushed her Harry Potter books*
*To the back of her bookshelf*
*Because she thought they made her less smart*
*Was it the day she realized that glass slippers*
*May not be the most practical footwear*
*Was it the day she was just too tired*
*To climb up to the sky*

*I try to reason with myself*
*Maybe it's a good thing she's gone*
*All those missing fairytale books*
*Just means more space for Shakespeare*
*More space for believing in things*
*That I don't really care about*
*I tell myself it's only the birth of wisdom*
*But then I stop*
*No*
*It's not the birth of wisdom*
*It's only the death of innocence*
*It's only the fall of fantasy*
*It's only the rise of fear.*




*I'm afraid of fairytales*
*I'm afraid I'll prick my finger*
*At the horn of a unicorn*
*I'm afraid my Knight in Shining Armor*
*Would not glow in the dark*
*I'm afraid my fairy godmother*
*Will not come when I need her*
*I'm afraid my crazy step sisters*
*Will someday triumph*
*I'm afraid my Happily Ever After*
*Will never come.*
*But if it does*
*I would still be so afraid*
*I would seek the poison apple*
*And readily take a bite*
*Because in my heart*
*I know*
*That Happily Ever After*
*Does not last forever.*

***Bhavana Bhattiprolu is a quirky teenager who dabbles in writing and performaning spoken word poetry. 'Peaceful Vices' is her debut colletion of poems, she has written during her teenage life. This book is released recently in Hyderabad by Dr. N. Jayaprakash Narayan.***

## కొసరి పాటలు
# కొసరాజు



**కొసరాజు పేరు వినగానే 'ఏరువాకా సాగారో', 'కళ్లుతెరచి కనరా', 'జయమ్ము నిశ్చయమ్మురా' వంటి ప్రబోధాత్మక గేయాలు, 'చెంగు చెంగునా గంతులువేయండీ', 'సై సై జోడెడ్లాబండీ', 'ఒలియోబలీ' వంటి రైతు జీవిత దర్పణాలు, 'ఏ నిమిషానికీ ఏమి జరుగునో' వంటి తాత్విక గీతాలు, 'జేబులో బొమ్మ', 'నీ సోకు చూడకుండా నవనీతమ్మా', 'సరదా సరదా సిగిరెట్టూ', 'అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే', 'చూసి చూసీ కళ్లు కాయలే కాచాయి' వంటి అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరి పాటలు, జానపద గీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.**

**కొసరాజు రాఘవయ్యగారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలి ప్రవేశం తరువాత చాలాకాలానికి 'పెద్దమనుషులు ' సినిమాతోగానీ జరగలేదు.పెద్ద మనుషులు తర్వాత కొసరాజు వ్రాసిన సినిమా 'రాజూ పేద'. ఆ సినిమా పాటల విజయం 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసింది. 'రోజులు మారాయి' లోని 'ఏరువాక' పాట గురించి పోయినసారి చూశాం. ఇప్పుడు ఈ సినిమాలోని కొన్ని ఇతర పాటలు చూద్దాం.**

# రోజులు మారాయి-2




భూ వసతి తరవాత రైతుకు అత్యంత ముఖ్యమైన వనరు నీటివసతి. నారు పోసిన దగ్గరి నుండి ఫల సాయం అందేవరకూ తగినంత నీటి సదుపాయం ఉండటం పైరుకు అత్యంత ఆవశ్యకం. ముఖ్యంగా వరిసాగుకు అత్యధికంగా నీరు అవసరం.

తన మాట వినలేదన్న అక్కసుతో భూస్వామి సాగరయ్య రైతులకు పంటకాలువనీరు రాకుండా చూస్తాడు. దానికి ప్రతిగా రైతులు శ్రమశక్తితో కొత్త బోదె తవ్వుకునే సందర్భానికి కొసరాజు వ్రాసిన 'రండయ్య పోదాము మనము' పాట ముందుగా చూద్దాం.

ఏరువాక పాటలాగే ఈ పాట కూడా ఉత్తేజ భరితంగా రైతులను కార్యోన్ముఖుల్ని చేసే విధంగా ఉంటుంది. ఇక్కడ సందర్భం అన్యాయాన్ని ఎదుర్కొని పోరాడే సమయం కూడా. పైగా నీరు జీవన్మరణ సమస్య. అందుకు తగ్గట్టుగా పాట మరింత ఉద్వేగంతో, బలంతో సాగుతుంది. కొండల్ని పిండి కొట్టటం, బసవడు చెండించి రంకె వేయడం, ఏక ధాటిగా నడవటం, బంజర్లు బదాబదలు (చెల్లా చెదురు) చేయటం, అడవులు హతాహతమైపోవటం ఇవన్నీ ఒక చైతన్యాన్నీ శక్తినీ సూచించేవే. నీరు లేక రైతుల గుండెకోత ప్రత్యక్షంగా చూసినవాడు కావడమో ఏమో గాని కొసరాజు వారి అవేశంలో మమేకమై ఈ పాట వ్రాయగలిగారు.

ఏళ్లుకోళ్లు అన్నమాటలో కోలు అంటే పెద్ద, అధికం అనే అర్థం ఉంది (పెద్ద, లేక అనేక ఏరులు అన్న అర్థం కావచ్చు). కోటి విద్యలు కూటికొరకే అన్న సామెతను మార్చి ఏవిద్యలైనా ఆహారభిక్ష పెట్టే నాగేటిచాలు ముందు తలవంచాల్సిందే అని వ్రాసారు కొసరాజు. అయితే ఇంత ఆవేశంలోనూ కవితాస్పర్శ వదలుకోలేదు ఆయన. 'భూదేవి కరుణించి పుల కాంకురంబెత్తి ' అన్నపాదంలో పులకాంకురం అన్న మాటకు పులకరించిన శరీరం రోమాంచితం అవటం అన్న అర్థం వస్తుంది. అలాగే అంకురం అన్నమాటకు

రండయ్య పోదాము మనము
లేచి రండయ్య పోదాము మనము
ఇకను కొండలన్నీ పిండికొట్టి పారేద్దాము
బసవన్న చెండించి రంకె వేస్తున్నాడు
పాలేరు మనతోటి పయనమౌతున్నాడు
భూదేవి కరుణించి పులకాంకురంలెత్తి
రత్నాల ముత్యాలరాశి గురిపిస్తుంది ॥రండయ్య॥

కాపు బీదేగాని గడ్డ బీదేగాదు
కోటివిద్యలు గూడ కొండ్రకే లోకువ
ఏకధాటీగ మనము ఏకమై నడవాలి
కరువు రక్కసి గుండె తారెత్తి పోవాలి ॥రండయ్య॥

తుంగభద్రా కృష్ణ గోదావరీనదులు
చెంగు చెంగున దొరలి చేలపై తిరగాలి
గట్లు తన్నుక పంట కాలువలు పారాలి
గర్భ దారిద్ర్యమ్మ కడతేరిపోవాలి ॥రండయ్య॥

బంజర్లనన్నిటిని బదలదాలంగజేసి
అడవులన్నీ హతాహతముగా చెక్కేసి
దేవుడిచ్చిన తీర్థ మెవడడ్డగించినా
ప్రవహింపజేస్తాం బ్రతుకు సాగిస్తాం
గంగా మహాదేవి గబగబా రావాలి
గిరగిరా జరజరా తిరిగి హోరెత్తాలి
జలజలా బొలబొలా వదులు పరుగెత్తాలి
ఏళ్లుకోళ్లేకమై ఎగసి నీళ్లు రావాలి
కదలి రావమ్మా పొంగి రావమ్మా దూకి రావమ్మా

మొలక అన్న అర్థంకూడా వుంది. రెండు అర్థాలకూ సరిపోయే అందమైన పాదం ఇది ఎత్తి అన్న మాట కూడా సార్థకంగా వాడబడింది.

## 2

ఊడుపుల సమయంలో రైతులకు నారు దొరక కుండా చేస్తాడు సాగరయ్య. పొరుగూళ్లో ఉన్న గోపాలం అనే స్నేహితుడి ద్వారా కావళ్లతో నారు తెచ్చి రక్షిస్తాడు కథానాయకుడు వేణు. ఇక్కడ ఒక పాట పెట్టటం,



మా రాజ వినవయ్య మాగాణి నాటేటి -
మానవుల కుండేటి చింత

పొద్దున్నె రమ్మని పోరుబెడతారు
మద్ద్యాలకూటికే మసలుకోనీరు
సూరేడు గర్భంలొ చొచ్చుకున్నదాక
నారుయేతలొ మమ్ము నడుమెత్తుకోనీరు ॥మా॥

కడుపుమాడి మేము వాల్లయేళ్లబడితె
రేపుమాపని చెప్పి తిప్పుకుంటారు
ఇపుడు గాదని బలే యేష్టపడతారు
కాదుగూడాదంటె కసురుకొని విసురుకొని
పిచ్చకొల్తల మాకు బొచ్చె బోర్లిస్తారు ॥మా॥

ఎంత జేదామన్న ఏడాది పొడుగునా
పనిపూటుగా దొరకబోదండి-బాకీలు చేసి బ్రతకాలండి
కూటికే చాలదు గుడ్డకే మిగులదు
కడుపులో కాళ్లెట్టి కాలమ్ము దోయాలి ॥మా॥

అప్పడిగితే బాబు ఆధారమేమిటని
చేతితోనే సున్న బెడతారు-పెదవి విరచి బెట్టు చేస్తారు
అంతగా బతిమాల్తె ఆరుగాలము గూడ
వెట్టిచాకిరితోటె వేధిస్తు వుంటారు ॥మా॥

కష్టాలు పడి కడుపుకాలు రోజులు పోయి
కమ్మనీరోజులొచ్చాయి-ప్రజలమాటే గెల్చెనోయి
బంగారు పండింతుమోయి
పాటుజేయక వట్టి బూటకాలతో జరుపు
పాతకాలం గడిచిపోయింది

అది ఇంత బాగా రావడం కొసరాజు వల్లనే అనడంలో అతిశయోక్తి లేదు.

చిన్నా పెద్దా రైతులందరికీ వరినాట్లు వేసే సమయంలో కూలీల అవసరం కలుగుతుంది (ఈ రోజుకు కూడా అదే పరిస్థితి ఉంది). ఆనాటి రైతు కూలీలు వారి ఘోష చెబితే ఎలా వుంటుందో అన్న ప్రశ్నకు ఈ పాట సమాధానం. ఎండలో వంగి నాట్లేస్తున్న మానవులకు వీపు మాడిపోతూ వుంటుంది. ఆ వేడి శరీరంలోకి వెళ్లి కడుపులో ప్రవేశించిందని అపురూపమైన వర్ణన చేశారు కొసరాజు 'సూరీడు గర్భంలో చొచ్చుకున్నాదాక' అన్న పాదంలో. తరువాత చరణంలో కడుపుమాడి అని వుంటుంది- అది ఎండ వల్లనైనా కావచ్చు, ఆకలి వల్లనైనా కావచ్చు. ఇంత కవితాత్మకంగా వ్రాసిన పంక్తులైనా అవి స్వభావోక్తిగానే అనిపిస్తాయి- అది అరుదైన ప్రతిభ గల కవికే సాధ్యం. పిచ్చ కొల్తలు, బొచ్చె బోర్లించడాలు, ఆరుగాలం (ఎల్లప్పుడూ), మొదలైన పల్లె పలుకుబళ్లతోపాటు, వాస్తవికత, వర్ణన, ఊహాశక్తి కలిసి ఉన్న పాట ఇది.

ఒలియ ఒలియో ఒలియా -
రావేలు గలవాడ రావ పాలిగాడ
ఒలియో ఓలీ పాలియో పాలీ -
వేయి వేలుగలవాడ రారా పాలీ
వేగుచుక్కా బొడిచి వినువీధికెక్కెరా
కొక్కొరోయని కోడిపుంజు కూతేసెరా
కల్లోలపడి జగము త్రుళ్లిపడి లేచెరా
బూటకపు బ్రతుకోల్ల ఆట కట్టిందిరా ॥ఒలియో॥

పైవాళ్ల లంచాల బాధ లేకుండాలి
వడ్డి డబ్బుల వాళ్ల వాతబడకుండాలి
చెమటదీసిన శ్రమా చేతులో కందాలి
మా చేను పండాలి మా యిల్లు నిండాలి ॥ఒలియో॥

పైరు జేసేదొకడు పంట గోసేదొకడు
చెట్టు నాటేదొకడు పండ్లు మెక్కేదొకడు
పనుల మోపేదొకడు పాడి తాగేదొకడు
పాటంత ఒకడిది ఫలిమింకొకడిదీ ॥ఒలియో॥

ఇల్లు గట్టేదొకడు ఇంట నుండేదొకడు
ఆస్థి గూర్చేదొకడు అనుభవించేదొకడు
రక్తమోడ్చేదొకడు రాజ్యమేలేదొకడు
పలుకుబడి ఒకడిదీ పదవి ఇంకొకడిదీ ॥ఒలియో॥

ఇంటి పెత్తనమొకడు వీధి పెత్తనమొకడు
గ్రామ పెత్తనమొకడు సీమ పెత్తనమొకడు
అందరూ అందలం ఎక్కి కూర్చుంటేను
అసలు మోసేదెవరొ అంతు దేలకపోయె ॥ఒలియో॥

గోచిపాతని యొకడు ఘోష బెడుతున్నాడు
కోటు లేదని యొకడు గొడవ జేస్తున్నాడు
తిండి దొరకక ఒకడు తిప్పలూ పడుతుంటె
తిన్న దరుగక ఒకడు తికమకలు పడెనురా॥ఒలియో॥

ఉన్న పనులకొకడు ఓపలేకున్నాడు
కొత్త పన్నుల నొకడు గుంజబోతున్నాడు
బంజరే లేకొకడు ప్రార్థిస్తు వుంటేను
చెరువు గట్టుక ఒకడు చేను జేస్తున్నాడు ॥ఒలియో॥

కరువు కాటాకాల బరువు మోయాలిరా
పనుల నోటికి జడిసి బ్రతుకు దోయాలిరా
అమ్మబోతే అడివి కొనబోతె కొరివిరా
న్యాయమంటే వినే నాథుడే లేడురా ॥ఒలియో॥

బంతిమాలు బంతిమాలుయ్యాలో
ఎల్లెడ్ల బంతిమాలుయ్యాలో -
పుల్లెడ్ల బంతిమాలుయ్యాలో
దున్నలూ దొక్కంగ తూగింది రాశి - ఉయ్యాలో
ఎద్దులూ దొక్కంగ ఎదిగింది రాశి - ఉయ్యాలో
రాశెక్కి పాలిగాడు రంపటిల్లాడే
వామెక్కి పాలిగాడు వంతబాడాడే
కళ్లంలో పాలిగాడు గంతులేశాడే
మా చేలొ పాలిగాడు మంచె వేశాడే
బంతిమాలు బంతిమాలుయ్యాలో-
ఎల్లెడ్ల బంతిమాలుయ్యాలో



## 3

పొలిగాడు పంటలను వృద్ధి, సమృద్ధి చేయగల దేవుడు. కుప్ప నూర్చేటప్పుడు కళ్లంలోకి పరుగెత్తుకుని వచ్చేస్తూ ఉంటాడు. ఈ పొలిగాడి పాటలు జానపద సాహిత్యంలో నూర్పిళ్ల పాటలుగా ప్రచారంలో వున్నాయి. ఇటువంటి పాటకు తగ్గ సందర్భం రోజులు మారాయి సినిమా ప్రారంభంలోనే వస్తుంది. జానపదుల బాణీలు మూర్తీభవించిన కొసరాజు కలం నుండి ఈ క్రింది సుదీర్ఘ గీతం జాలువారింది.

ఒలి అంటే నష్టం, పొలి అంటే లాభం అన్న అర్థాలు ఉన్నాయి. పొలిగాడు వేలు, పదివేలు, నూరేలు, వేవేలు, కోటేలు ఇలా ఎన్నో వేలు గలవాడు. అతని చలవ వల్ల ఎద్దులూ, దున్నలూ తొక్కగా ధాన్య రాశి పెరిగిపోవాలనీ, అది చూసి పొలిగాడు రంపటిల్లి (విజృంభించి) గంతులేసి, మంచె వేసి ఆడాలనీ పాట సారాంశం. జానపదబాణీలోని పల్లవినీ, సొగసునీ, చైతన్యాన్నీ తీసుకుని, స్వతంత్రంగా అద్భుతమైన చరణాలు వ్రాశారు కొసరాజు.

వేగుచుక్కా బొడిచి వినువీధి కెక్కెరా, కొక్కొరో యంచు కోడిపుంజు కూతేసెరా, కల్లోలపడి జగము తుళ్లిపడి లేచెరా అని కావ్యసౌందర్యంతో ప్రత్యూషాన్ని వర్ణిస్తూ మొదలైన చరణాలు రైతుజనుల భయాలు, బాధలు, ఆశలు, లోకం తీరులు, వీటన్నిటినీ స్పృశించి పొలిగాడి చేష్టలతో ముగుస్తాయి. దశాబ్దాలు గడచినా వసివాడనిదీ పాట సాహిత్యం, సంగీతం, గానం.

## 4

లవకుశ సినిమాలో అన్నీ గొప్ప పాటలే అయినా లవకుశులు గానం చేసిన రామాయణ గాథలు మరింత ప్రత్యేకంగా ఉండటమే కాక అన్నీ కలిపి ఒక మినీకావ్యంలా ఉంటాయి. అదేవిధంగా రోజులు మారాయి సినిమాలో మనం ఇప్పటివరకూ చూసిన కొసరాజు రాఘవయ్య గారి నాలుగు పాటలూ సేద్యం లోని వివిధ దశలు (ఏరువాక సాగటం, నీటి సదుపాయం చేసుకోవటం, నాట్లు వేయడం, కుప్ప నూర్చడం) వర్ణిస్తూ అమోఘంగా అమరిపోయాయి. ఒక చిన్ని ఖండకావ్య సంపుటిగా ఈ పాటలను చూడవచ్చు.

ఇదే సినిమాకి కొసరాజు వ్రాసిన మిగతా పాటలు తరువాతి వ్యాసంలో చూద్దాం. ❀

## యువ రచయితల రచనలకు ఆహ్వానం

***హైస్కూలు, కాలేజి విద్యార్థులైన తెలుగు యువత నుంచి కథలు, కవితలు, వ్యాసాలు ఆహ్వానిస్తున్నాం. తెలుగులో కానీ, ఇంగ్లీషులో కానీ రాయవచ్చు.***

***వివరాలకు:***

*editor@tana.org*

# Happy
# Fathers Day



మా పిల్లలెప్పుడూ
నీ బొమ్మ గీస్తూనే వుంటారు;
కనుల కేన్వాసు పై
చేష్టల కుంచెతో!
తేరిపార చూస్తినా
పొడవాటి నీడలో
వేలెడంత నువ్వు
ఆ నీడను చెరిపేస్తూ
నేను.

పాతికేళ్లు పైబడ్డాక కానీ
అర్థం కాలేదు-
పరమార్థం ఏమిటన్నది?
అమ్మ అద్దం
వెనుక కనుపించని
కళాయిపూత
నువ్వని.

